జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 21 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 118 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా **జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విలేఖరుల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు** కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

శ్రీ పనాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com



అక్రమార్కులతో అధికారుల దోస్తీ



ఎమ్మెల్యే అనుచరులకు దాసోహం








- డీసీకి దినదిన సంపాదన?
- సామాన్యప్రజలపై ప్రతాపం
- ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు
- ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం
- అధికారం అండతో అక్రమాలకు ఊతం
- సామాన్యుల గోడు వినేవారెవరు?
- అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా?
- ప్రజల ఫిర్యాదులపై చర్యలు తీసుకునేదెప్పుడు?
- 5 నెలలు గడుస్తున్నా చర్యలు శూన్యం
- కింది స్థాయి అధికార్ల పై నెపం
- డీసీ కి భాద్యత లేదా ?
- శానిటేషన్ ఒక్కటే సరిపోద్దా ?
- డీసీ తీరుపై అనుమానాలు
- ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్

కూకట్ పల్లి నవంబర్ (ప్రజా జ్యోతి):-
ఆల్విన్ కాలనీ సర్కిల్ వింత పోకడలకు నిలయం అయ్యింది. అర్ధబలం రాజకీయ అండ ఉంటె చాలు అధికారులు విచ్చలవిడి తనంతో రెచ్చిపోయి సామాన్యుల పై ప్రతాపం చూపిస్తున్నారు. రాజకీయ నాయకులకు డబ్బు ,పలుకుబడి ఉన్నవాళ్లకు దాసోహం అవుతున్నారు.సామాన్యుల ఫిర్యాదులను పట్టించుకున్న పాపాన పోరు. సామాన్యులు చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగిన వాళ్ళ వింత సమాధానాలు వింటే విస్మయం చెందవలసిందే. సామాన్యులు ఇచ్చిన ఫిర్యాదులకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు.

10

దక్షిణ ప్రాంతీయ రింగ్ రోడ్డుకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభం!



- రంగారెడ్డి జిల్లాలో 7 మండలాలు,28 గ్రామాల మీదుగా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్
- 100 మీటర్ల వెడల్పుతో 75.05 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు

12

బీద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం
- పడకల్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి హేయమైన చర్య!



- దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి!
- సిఐటియు జిల్లా కార్యదర్శి డి జగదీష్ డిమాండ్
- ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో
- కార్మికుల ధర్నాతో ఎక్కడికక్కడే నిలిచిన వాహనాలు

8

ప్రతీ కుటుంబానికి భీమా ఇందిరమ్మ జీవిత బీమా.!



- సంక్షేమ చరిత్రలో సరికొత్త అధ్యాయం..
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా!
- పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న మల్‌రెడ్డి రంగారెడ్డి..

2

జూకల్ లో ఘనంగా మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డి వర్ధంతి వేడుకలు

ఏనుగు వేణు రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వేణు రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు





రాజేంద్రనగర్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం జూకల్ గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డి వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన వేణు రెడ్డి విగ్రహాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆవిష్కరించారు.
అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు,అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ
ఏనుగు వేణు రెడ్డి జూకల్ గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. సర్పంచ్ గా గ్రామ ప్రజల మన్ననలు పొందిన నాయకుడు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలిచిన గొప్ప వ్యక్తి. ఆయన చేసిన సేవలు, గ్రామ అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ మరువలేనివి.వేణు రెడ్డి లేని లోటు గ్రామానికి తీరనిది. ఆయన ఆశయాలను కొనసాగించేలా కుటుంబ సభ్యులు, అనుచరులు ముందుకు సాగాలి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.

అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొని వేణు రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళీధర్ రెడ్డి, అల్లికోల్ తాండ సర్పంచ్ రవీందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనమొల శ్రీనివాస్, బుర్కుంట సతీష్, రాళ్ల బండి ప్రసాద్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్,రాజు నాయక్, కుటుంబ సభ్యులు ప్రీతి చంద్రశేఖర్ రెడ్డి, మౌనిక అంకుష్ రెడ్డి, కీర్తి చంద్రశేఖర్ రెడ్డి, ఏనుగు ప్రమిల, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చేగూరు గ్రామంలో 962 కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

పేద కుటుంబాలకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు
చేగుర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం



కొత్తూరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి) నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో గ్రామంలోని 962 అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తోందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి ప్రత్యేక చొరవ, సహకారంతోనే చేగూరు గ్రామంలో ఇంత భారీ సంఖ్యలో రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా తాము నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించి, రేషన్ కార్డులు మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం గారికి, మరియు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆవులమంద శివశంకర్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ సియెట్ మర్రెడ్డి, గ్రామ కార్యదర్శి నవీన్, జీపీఓ రాములు, వార్డు సభ్యులు మాన్క స్వాతి సురేష్, కావలి అర్జున భీమయ్య, మంచనపల్లి భాస్కర్, సోలిపేట విఘ్నేశ్వరి శ్రీనివాస్, ఎండీ ఖలీద్, పబ్బె శేఖర్, తొంట పూజిత ప్రవీణ్, గునుగుర్తి రాజశేఖర్, బీరెడ్డి రాయపు రెడ్డి, భీమేష్ మరియు చేగూర్ గ్రామస్తులు, మహిళలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి ధీమా ఇందిరమ్మ జీవిత బీమా.!

సంక్షేమ చరిత్రలో సరికొత్త అధ్యాయం.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా!

పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్న మల్‌రెడ్డి రంగారెడ్డి..

తొర్రూర్‌లో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే...

నియోజకవర్గంలో లక్ష కుటుంబాలకు భరోసాగా నిలుస్తుందన్న ఎమ్మెల్యే...





ఇబ్రహీంపట్నం నవంబర్ 20 ప్రజాజ్యోతి: దేశ సంక్షేమ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా తెలంగాణలో తెచ్చిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం నిలుస్తుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని శుక్రవారం తొర్రూర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఫంక్షన్‌హాల్ వేదికగా ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అధికారయంత్రాంగం చేపట్టనున్న ఆన్‌లైన్ ఎంట్రీ ప్రక్రియను లబ్ధిదారుల సమక్షంలో బటన్ నొక్కి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ...
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో దాదాపుగా లక్షా 20వేల కుటుంబాలుండగా... లక్షకు పైగా కుటుంబాలకు ఈ పథకం భరోసానిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోతే, ఆపత్కాలంలో ఆ కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు ఈ కార్యక్రమం తెచ్చినట్లు చెప్పారు. అర్హతగల ప్రతి కుటుంబానికి ఈ పథకం వస్తుందని, బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. పేదప్రజల సంక్షేమం కేవలం కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని.... గత పథకాలు కొనసాగిస్తూనే, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు, సన్నబియ్యంలాంటి అనేక విప్లవాత్మక పథకాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు పట్టించుకోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన ఈ పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ కార్యకర్తలకు మల్‌రెడ్డి పిలుపునిచ్చారు. అర్హులైన వారందరికీ ప్రయోజనం చేకూరేలా చూడాలన్నారు. అలాగే, ప్రజలందరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా అధికారులకు సహకరించాలని మల్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథరెడ్డి, మంచాల పిఏసిఎస్ చైర్మన్ వెదిరె హనుమంత రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు నీళ్ల భాను గౌడ్, దారు రాఘవేందర్, ఇందూరి శ్రీనివాస్, రాందాస్ నాయక్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాష, నాయకులు జంగారెడ్డి, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

2047 నాటికి తెలంగాణకు 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం : సీఐఐ



హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) : 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే హైదరాబాద్‌కు ఆవల పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను విస్తరించాలని సీఐఐ తెలంగాణ రాష్ట్ర మండలి చైర్మన్, రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్ ఎం.గౌతమ్ రెడ్డి అన్నారు. సీఐఐ తెలంగాణ, ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంయుక్తంగా నిర్వహించిన ప్రాంతీయ వృద్ధిపై ఉన్నతస్థాయి సదస్సులో ఎఫ్‌డీఆర్ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ చిన్న పట్టణాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. న్యూయార్క్ యూనివర్సిటీ స్టెర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్ విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్, మాజీ ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ డా.మాంటెక్ సింగ్ అహ్లువాలియా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విధాన సంస్కరణలు, భూసేకరణ, విద్యుత్, నీటి భద్రత, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సీఐఐ తెలంగాణ వైస్ ఛైర్మన్, సిగ్నోడ్ ఇండియా ఎండీ గౌరవ్ మహేశ్వరి మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థ పాలన, పరిశ్రమలు–ప్రభుత్వం మధ్య సమన్వయం అవసరమని అన్నారు.

డాక్టర్ జెల్ల అజయ్ కినోవాక్స్ ఫిజియోథెరపీ కేంద్రం ప్రారంభం



ఎల్బీనగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) ఎల్బీనగర్ పరిధిలోని జెడ్పీ రోడ్డు చౌరస్తాలో డాక్టర్ అజయ్ కినోవాక్స్ అడ్వాన్స్‌డ్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక ఫిజియోథెరపీ సేవలు, పునరావాస చికిత్సల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిద్ధార్థ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన కుల్కచర్ల మండల పిఎసిఎస్ చైర్మన్ బొలుసుని భీమిరెడ్డి



కుల్కచర్ల మండలం నవంబర్ 20 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో ఈరోజు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా మూడు గ్రామపంచాయతీలో ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా వీరంపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం పిఎసిఎస్ చైర్మన్ భీమిరెడ్డి ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు భీమ్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ పెద్ద కోల్పోతే కుటుంబం దిక్కుతోచని పరిస్థితుల్లో ఉంటుందని అందువలన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ఎంపీడీవో రామకృష్ణ నాయక్ జోగు వెంకటయ్య గౌడ్ మాజీ ఎంపిటిసి ఆనందం పిరంపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం వెంకటయ్య ఉప సర్పంచ్ శాంత మొగులయ్య గ్రామ ప్రజలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

చందానగర్ లో మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా సెలక్షన్స్

2026 పోస్టర్ ఘనంగా ఆవిష్కరణ

శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి):చందానగర్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సెలక్షన్స్ – 2026 పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు. చందానగర్ లోని పి.జె.ఆర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నవంబర్ 22న సెలక్షన్స్...రంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ సెలక్షన్స్ 22-11-2026, ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చందానగర్ లోని పి.జె.ఆర్ స్టేడియంలో జరగనున్నాయి. 30+ నుండి 80+ వయస్సు గల పురుషులు, మహిళలు ఇందులో పాల్గొనవచ్చు.ఈ సెలక్షన్స్ లో పరుగు, జంప్స్, త్రోస్, వాక్ వంటి విభాగాలలో పోటీలు నిర్వహించనున్నారు. సెలక్షన్స్ అనంతరం సన్మాన కార్యక్రమం మరియు భోజనం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో...ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్,జిల్లా అధ్యక్షులు, కొండా





విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి స్వాతి గౌడ్,సురేందర్ పటేల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులు చిరంజీవులు,సంయుక్త కార్యదర్శిలు సుల్తానా,నిరూప్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు రంగ రావు,శ్వేత,సుస్మిత రెడ్డి,తదితరులు పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ... వయస్సుతో సంబంధం లేకుండా క్రీడల పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సెలక్షన్స్ లో పాల్గొనాలని,ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలే ఉత్తమ మార్గమని అన్నారు.రంగారెడ్డి జిల్లా నుండి ఎక్కువ మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంట్రీల కోసం సంప్రదించండి: 9394868993, 9032748446ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కోచ్ లు, క్రీడాకారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ఇందిరమ్మ కుటుంబ బీమాకు శ్రీకారం

ఆకుతోటపల్లిలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం.. --- మండలవ్యాప్తంగా 4,668 కుటుంబాలకు ప్రయోజనం

ఆమనగల్లు,ప్రజాజ్యోతి,నవంబర్ 20: ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి ఆమనగల్లు మండలంలో శ్రీకారం చుట్టారు. శుక్రవారం ఆకుతోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ పథకాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీపాతి అండాలు వివరాలను నమోదు చేయడంతో పథకం అమలు ప్రక్రియ ప్రారంభమైంది.ఆమనగల్లు మండలంలో మొత్తం 4,668 కుటుంబాలు ఉండగా, వాటికి సంబంధించి 5,285 ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఆకుతోటపల్లి గ్రామంలోని 847 రేషన్ కార్డుల



వివరాలను నమోదు చేయనున్నారు. ఆధార్, రేషన్ కార్డుల ఆధారంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరిస్తారు. నమోదు ప్రక్రియ పూర్తయిన అనంతరం లబ్ధిదారుల మొబైల్ ఫోన్లకు నిర్ధారణ సందేశాలు పంపిస్తారు. అవసరమైన చోట ఓటీపీ ద్వారా వివరాలను ధ్రువీకరిస్తారు.తొలుత ఆకుతోటపల్లిలో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని త్వరలోనే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు విస్తరించనున్నారు. ఇందుకు సంబంధించి గ్రామాల వారీగా షెడ్యూల్ విడుదల చేయనున్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాల నమోదు ప్రక్రియను సైతం ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చేపట్టనున్నారు. ఈ మొత్తం ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్హులైన ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలతో గ్రామ పంచాయతీ కార్యాలయాలను సంప్రదించి నమోదు ప్రక్రియకు సహకరించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి

క్రీడలతోనే విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు!

డా. బి.ఎస్. రావు మెమోరియల్ స్పోర్ట్స్ డే -- 2026 వేడుకల్లో ఏజీఎం వెంకట్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్టు/నవంబర్ 20(ప్రజాజ్యోతి) శ్రీ చైతన్య సీబీఎస్ఈ స్కూల్,ఖల్సా బ్రాంచ్ హయత్ నగర్ డీఎస్ఎన్ఆర్ జోన్ ఆధ్వర్యంలో డా. బి.ఎస్. రావు మెమోరియల్ స్పోర్ట్స్ డే -- 2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ క్రీడా కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం ఎం. వెంకట్ రెడ్డి క్రీడా వేడుకలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో క్రీడలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, ఓటమికి ఏమాత్రం భయపడకుండా నిజమైన క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే



అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతోపాటు వారిలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు స్పోర్ట్స్ డే ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరచాలని, ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ చైతన్య విద్యార్థుల విద్యాభివృద్ధితోపాటు శారీరక, మానసిక వికాసానికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులను, విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సమురాయ్, స్పార్టన్స్, వైకింగ్స్ తదితర హౌస్‌లకు చెందిన కెప్టెన్లు, సీసీఏ కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్ల ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన రంగురంగుల మార్చ్‌పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కవాతు మైదానంలో ఉత్సాహాన్ని నింపింది.ప్రిన్సిపాల్ బి. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో, డీన్ జె. ఉమాకాంత్, ఏవో చంద్రశేఖర్, జోనల్ పీఈటీ అయోధ్య,పెట్ అఖిల పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు సమన్వయంతో కృషి చేసి స్పోర్ట్స్ డేను విజయవంతం చేశారు.

మౌలిక వసతుల ఏర్పాటు...మరింత అభివృద్ధికి తోడ్పాటు

జగద్గిరిగుట్ట డివిజన్ లో 4.00 కోట్ల రూపాయల నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి) మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా దేవమ్మ బస్తి, మైసమ్మ నగర్, వాంబే కాలనీ, భూదేవి హిల్స్, మద్దూర్ నగర్, సీసాల బస్తి, రింగ్ బస్తి, భగత్ సింగ్ మార్గ్ వంటి ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు, మన అభివృద్ధి సాధ్యమని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో జగద్గిరిగుట్ట డివిజన్లోని ప్రతి కాలనీలో పూర్తిస్థాయి మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, పార్టీ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆయా కాలనీల వాసులు బసవేశ్వర్, మహేందర్, బ్రహ్మానంద చారి, ముఖేష్, రవి సాగర్, విటల్, త్రివేణి, మల్లాచారి, సురేష్, రాము, ముంతాజ్ అలీ, పాషా బాయ్, రాములు, రషీద్, ఆజమ్, మహమూద్, హాజీ, చంద్రశేఖర్, రాజేష్, విగ్నేష్, గణేష్ గౌడ్, పాపులు గౌడ్, యాదగిరి, మల్లారెడ్డి, శోభ, మంజుల, సీనియర్ నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు మెట్ల శీను, శశిధర్, జై హింద్, సాజిత్, ముంతాజ్, నాగరాజు, కయ్యూం, ఎర్ర లక్ష్మయ్య, మహేందర్, మహమ్మద్, సన్నీ, కన్నప్ప, అయోధ్య, అంజయ్య, పరశురాం, శీను తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ చేయూత పింఛన్లు

మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి
కౌన్సిలర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



చేవెళ్ల నవంబర్ 20 (ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు పామెనలో కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో చేయూత పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాముగౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, కృష్ణ నాయక్ పాల్గొని లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. చేయూత పింఛన్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉన్నవారు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌన్సిలర్ ధవల్గారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ వార్డులో 37 మంది పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, 25 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన అర్హులకు కూడా పింఛన్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు ఎర్రగోపాల్, ప్రధాన కార్యదర్శి విజయ్, యాదయ్య గౌడ్, బుచ్చయ్య, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ సెయిలింగ్ ఇంపాక్ట్ అవార్డు గెలుచుకున్న యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్



హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) : 2026 వరల్డ్ సెయిలింగ్ 11వ అవర్ రేసింగ్ ఇంపాక్ట్ అవార్డును యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(వైసీహెచ్) గెలుచుకుందని వైసీహెచ్ అధ్యక్షుడు, హై పర్ఫార్మెన్స్ డైరెక్టర్ సుహీమ్ షేక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చైనాలోని కింగ్దావోలో జరిగిన వరల్డ్ సెయిలింగ్ అవార్డుల కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు చెప్పారు. ఈ అవార్డు గెలుచుకున్న తొలి భారతీయ సంస్థగా వైసీహెచ్ నిలిచిందన్నారు. 2009లో హుస్సేన్ సాగర్‌పై స్థాపించిన ఈ సంస్థ ఇప్పటివరకు 3 వేల మందికి పైగా పేద పిల్లలకు ఉచిత సెయిలింగ్ శిక్షణ అందించిందని తెలిపారు. వీరు 332 జాతీయ పతకాలు, 97 జాతీయ ఛాంపియన్‌షిప్‌లు, 19 దేశాల్లో 29 అంతర్జాతీయ పతకాలు సాధించినట్లు చెప్పారు. 32 మంది నావికాదళ, సైనిక వృత్తుల్లో చేరగా, ఐదుగురు అధికారులు అయ్యారని తెలిపారు. ఈ గుర్తింపు పిల్లలు, కోచ్‌లు, మద్దతుదారుల సమష్టి విజయమని పేర్కొన్నారు. వరల్డ్ సెయిలింగ్ డెవలప్‌మెంట్ ఫోరమ్‌లో ప్రధాన వక్తగా పాల్గొన్నట్లు చెప్పారు.

వనస్థలిపురంలో సత్య ఏజెన్సీస్ రెండో షోరూమ్ ప్రారంభం

ఎల్బీనగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) వనస్థలిపురం వినియోగదారులకు మరింత చేరువయ్యే లక్ష్యంతో సత్య ఏజెన్సీస్ తన రెండో షోరూమ్‌ను వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభించింది. ప్రారంభోత్సవం సందర్భంగా టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, ఏసీలు, మొబైల్స్ తదితర గృహోపకరణాలపై ప్రత్యేక రాయితీలు ప్రకటించారు. సులభమైన ఈఎంఐ, జీరో డౌన్‌పేమెంట్, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అంతేకాకుండా ప్రతి మూడు గంటలకు ఒక అదృష్ట విజేతకు సైడ్ బై సైడ్ రిఫ్రిజిరేటర్‌ను బహుమతిగా అందించనున్నట్లు వెల్లడించారు. వినియోగదారులు ఈ ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



షిర్డీ హిల్స్‌లో బస్తీ బాట నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్ యాదవ్.. విద్యుత్ సమస్యల పరిష్కారానికి హామీ

కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి) షిరిడి హిల్స్ బస్తి వాసులు శేఖర్ యాదవ్ దృష్టికి పలు సమస్యలు అందులో ముఖ్యంగా త్రీఫేస్ కరెంటు మరియు రెండు కరెంటు స్తంభాలు విరిగిపోయినాయి వాటిని మార్పించాలని తీసుకురావడం జరిగింది. శేఖర్ యాదవ్ జిల్లా అధ్యక్షులు ఓబీసీ మోర్చా మేడ్చల్ అర్బన్. బస్తీలో పర్యటించి వాటిని ప్రత్యేకంగా చూసి ఆ యొక్క సమస్యలు పరిష్కరించడానికి కోసం సంబంధిత అధికారులతోటి మాట్లాడి త్వరలోనే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సిద్ధిరాం రెడ్డి , ప్రభాకర్ నరేందర్ సురేందర్ నర్సింగ్ నాయక్ నగేష్ ప్రభుదాస్ రాజు మరియు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం -- సమాజ ప్రయోజనాల కోసం ఐక్యంగా పోరాడుతాం

ఎస్.పి. రవికాంత్‌కు, తాండూరు కౌన్సిలర్లు అల్లాపూర్ శ్రీకాంత్, బంటు.వేణుగోపాల్‌కు బషీరాబాద్ యువజన సంఘం సంపూర్ణ మద్దతు

బషీరాబాద్ నవంబర్ 20 ప్రజా జ్యోతి గత కొన్ని రోజులుగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన రాజకీయ ప్రజాప్రతినిధులపై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలు, మాటల దాడులను తెలంగాణ ముదిరాజ్ యువజన కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా తాండూరు యువజన నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.పి. రవికాంత్‌కు తమ సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించింది. అదేవిధంగా తాండూరు మున్సిపల్ కౌన్సిలర్లు అల్లాపూర్ శ్రీకాంత్, బంటు వేణుగోపాల్‌కు కూడా పూర్తి మద్దతు తెలియజేసింది.

వారు ఏ రాజకీయ పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నది తమకు ముఖ్యం కాదని, ముదిరాజ్ సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులుగా వారు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో, సమాజ ప్రయోజనాల పరిరక్షణలో వారికి అండగా నిలుస్తామని కమిటీ నాయకులు స్పష్టం చేశారు. వారి నాయకత్వంపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు.ముదిరాజ్ సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులను అవమానించడం, బెదిరించడం లేదా లక్ష్యంగా చేసుకుని అనుచితంగా వ్యవహరించడం సహించేది లేదని, ఇలాంటి చర్యలు పునరావృతమైతే ఐక్యంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టపరమైన మార్గాల్లో గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు వేరైనా సామాజిక ఐక్యత ఒక్కటేనని, రాజకీయ అభిప్రాయాలు వేరైనా సమాజ ప్రయోజనాలు, ఆత్మగౌరవం విషయంలో ముదిరాజులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ముదిరాజ్ సమాజ ప్రయోజనాలను, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని, ఎలాంటి పరిస్థితులనైనా సంఘటితంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ఐక్యతే మన బలం -- ఆత్మగౌరవమే మన లక్ష్యం -- సమాజ ప్రయోజనాల పరిరక్షణే మన సంకల్పం!

మేట్టు సాయి సంపత్ రాష్ట్ర సమన్వయకర్త, తెలంగాణ ముదిరాజ్ యువజన కమిటీ

తలారి విక్రమ్ జనరల్ సెక్రటరీ, తాండూరు నియోజకవర్గ ముదిరాజ్ యువజన కమిటీ



పోక్సో కేసులో నేరస్థుడికి 20ఏండ్ల కారాగార శిక్ష -బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా

తాండూరు నవంబర్ 20 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణ సర్కిల్ పరిధిలో నమోదైన ఓ పోక్సో కేసు దర్యాప్తులో భాగంగా న్యాయస్థానం సంచలన్న తీర్పు వెలువరించింది. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి న్యాయస్థానం 20 సంవత్సరాల కారాగార శిక్ష విధించడంతో పాటు బాధితురాలికి ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల పరిహారం మంజూరు చేసినట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తాండూరు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 76/2017గా ఐపీసీ సెక్షన్లు 366, 376(2)(ఐ)(ఎన్), 506, పోక్సో చట్టంలోని సెక్షన్లు 3, 4, 9(ఎం)అలాగే ఎస్సీ /ఎస్ టి అట్రాసిటీస్ చట్టంలోని సెక్షన్ 3(2)(వి) కింద కేసు నమోదు చేయబడిందని వివరించారు. ఇట్టి కేసు ను వికారాబాద్ జిల్లా కోర్టులో విచారణ కొనసాగిందన్నారు. కేసులో నిందితుడైన బండమిడి నర్సింలు, తండ్రి బాగప్ప, వయస్సు 37 సంవత్సరాలు, కులం బీసీ ముదిరాజ్, వృత్తి కూలీ, తాండూరు మండలం, జిన్గూర్తి గ్రామ నివాసిపై న్యాయస్థానంలో నేరం రుజువు కావడంతో వికారాబాద్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పి. ప్రదీప్ నాయక్ గురువారం నాడు కేసును పరిశీలించిన తదుపరి నిందితుడికి 20 సంవత్సరాల కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారని చెప్పారు. అదేవిధంగా బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల పరిహారం అందించనున్నారని వివరించారు.ఇట్టి కేసు దర్యాప్తు న్యాయపరమైన ప్రక్రియలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బందిలో మొదటి దర్యాప్తు అధికారిగా అప్పటి తాండూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. వెంకట రామయ్య , రెండవ దర్యాప్తు అధికారిగా అప్పటి తాండూరు డీఎస్పీ ఎం. రామచంద్రుడు వ్యవహరించారని చెప్పారు. ప్రస్తుత తాండూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న జి. పరమేశ్వర్ గౌడ్ కేసుకు సంబంధించిన తదుపరి ప్రక్రియలను సమన్వయం చేశారని చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్ న్యాయస్థానంలో ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించారన్నారు. అదేవిదంగా భారోసా కేంద్రం తరఫున కీర్తి ఆకుల బాధితురాలికి అవసరమైన న్యాయపరమైన సహకారం అందించారని చెప్పారు. కోర్టు డ్యూటీ అధికారిగా ఎం.డి. షరీఫ్ (పీసీ 11336), గతంలో కోర్టు డ్యూటీ అధికారిగా పనిచేసిన ఎం.డి. తౌఫీక్ (పీసీ 10327) తమ విధులు నిర్వహించారని వెల్లడించారు. బ్రీఫింగ్ ఆఫీసర్ వికారాబాద్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ బ్రిఫింగ్ ఉ కోర్టు లైజన్ ఆఫీసర్‌గా ఎస్. నిరంజన్ గౌడ్ (పీసీ 5598) బాధ్యతలు నిర్వహించారని గుర్తు



చేశారు.అలాగే మహిళలు, బాలికలపై జరిగే నేరాల పట్ల వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి కేసులో సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టి, న్యాయస్థానంలో నేరం రుజువయ్యేలా అవసరమైన ఆధారాలను సమర్పించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కేసులో సమన్వయంతో పనిచేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, భారోసా కేంద్రం సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

పోల్కంపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం..
జిల్లాలోనే తొలిసారిగా గ్రామపంచాయతీ వెబ్‌సైట్ ప్రారంభించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



బీమా పథకాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పూడూరు మండలం తుర్కయెంకేపల్లి, పోల్కంపల్లి గ్రామాలతో పాటు పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిగి మండలం పోల్కంపల్లి గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సంఘం భవనం, మరో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి జీవనోపాధి ఆర్థిక సాధికారత కేంద్రం (వర్క్‌షెడ్), రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

జిల్లాలోనే తొలిసారిగా సమగ్ర గ్రామపంచాయతీ వెబ్‌సైట్

వికారాబాద్ జిల్లాలోనే తొలిసారిగా పోల్కంపల్లి గ్రామపంచాయతీకి రూపొందించిన సమగ్ర వెబ్‌సైట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ గ్రామస్థాయి సేవలు ప్రజలకు డిజిటల్ రూపంలో అందుబాటులోకి రానున్నాయి. గ్రామ పరిపాలనలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామస్థాయికి చేరవేయడం ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధారాణి, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



284వ డివిజన్ గణేష్ నగర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284వ డివిజన్ మాణిక్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిలిప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిజోనల్ కమిషనర్ పింకేష్ (ఐఏఎస్) పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా కల్పించడంతో పాటు, ప్రజలకు ఆర్థిక భద్రత అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, డీసీసీ సెక్రటరీ ఎం.డి. జాకీర్, డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకోడే శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదానికి గురైన వార్తా విలేకరి మంగలి నరసింహులును పరామర్శించి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ ఏ. చంద్రప్రియ.



మోమిన్ పేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి) మోమిన్‌పేట మండల పరిధిలోని వెల్ చాల్ గ్రామానికి చెందిన వార్త విలేకరి మంగలి నరసింహులు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే ఈ విషయం తెలుసుకున్న మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ చంద్రప్రియ శుక్రవారం వార్తా విలేకరి మంగలి నరసింహులు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం బాధిత విలేకరికి మన చంద్ర ఫౌండేషన్ తరఫున ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు.ఈ సందర్భంగా మంగలి నరసింహులు డాక్టర్ ఏ. చంద్రప్రియకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవతా సేవలు అందిస్తున్న మన చంద్ర ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి బుచ్చిరాములు ఫౌండేషన్ సభ్యులు బుధారపు బుచ్చిరెడ్డి, రాజు, వెంకట్ తదితరులు ఉన్నారు.

మహిళా రైతుకు అండగా నిలిచిన మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ. చంద్రప్రియ.



మోమిన్ పేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి) దుర్గం చెరువు గ్రామానికి చెందిన మహిళా రైతు కంకణి వెంకటమ్మ ఎంతో కష్టపడి సాగు చేసిన మొక్కజొన్న పంటను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పంట పూర్తిగా దగ్ధమైంది. ఆరు నెలల పాటు కష్టపడి పండించిన పంట కళ్లముందే బూడిద కావడంతో బాధిత మహిళా రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ. చంద్రప్రియ శుక్రవారం దుర్గం చెరువు గ్రామానికి విచ్చేసి బాధిత మహిళా రైతును పరామర్శించారు. ఆమెకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. అలాగే నాయకులు మధుసూదన్ రెడ్డి కూడా తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏ. చంద్రప్రియ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామస్తులందరూ ఐకమత్యంతో, పరస్పర ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి ఉండాలని సర్పంచ్‌తో పాటు గ్రామస్తులకు సూచించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, బుచ్చి రాములు, ఫౌండేషన్ సభ్యులు బుధరపు బుచ్చిరెడ్డి, రాజు, వెంకట్, దుర్గం చెరువు దుర్గం చెరువు సర్పంచ్ లావణ్య మోహన్. చంద్ర ప్రియ ఫౌండేషన్ మేడం దృష్టికి తీసుకుపోయిన ఐదో వార్డ్ మెంబర్ కిందికేరి పాండు గొల్ల శివకుమార్ గొల్ల సుధాకర్ సాయం ముల్ల ఇస్సాకు నన్ను సాబ్ మైబు మాజీ సర్పంచ్ మల్లేశం పటేల్ పాండయ్య గౌడ్ మురళి గౌడ్ గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు ఉన్నారు,

పాత కక్షలతో దాడులు.. బెదిరింపులు

కొత్త కోల్‌కుందాలో శాంతిభద్రతలకు విఘాతం.. ముగ్గురు నిందితులకు 14 రోజుల రిమాండ్!




మోమిన్‌పేట్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) పాత కక్షలు.. ఎన్నికల నాటి వివాదాలు.. ఆధిపత్య పోరు.. వెరసి గ్రామంలో అశాంతికి కారణమయ్యాయి. పాత గొడవలను మనసులో పెట్టుకొని మరోసారి ఘర్షణలకు దిగుతూ, వ్యక్తిని చంపేస్తామని బెదిరించి, వెంబడించి దాడికి పాల్పడిన ముగ్గురు నిందితులకు న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త కోల్‌కుందా గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి టప్పు ఖాజా పాషా (ఏ-1), టప్పు షాబుద్దీన్ (ఏ-2), రావులపల్లి మహేందర్ రెడ్డి (ఏ-3)లపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. గత ఎన్నికల సమయంలో జరిగిన గొడవలు, పాత కక్షలను మనసులో పెట్టుకొని ముగ్గురు నిందితులు ఇరు వర్గాలుగా ఏర్పడి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో గొల్ల మల్లేశంతో గొడవకు దిగి, చంపిస్తామని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు గుర్తించారు. అంతటితో ఆగకుండా నవంబర్ 12న ఉదయం 7 గంటల సమయంలో గొల్ల మల్లేశం ఇంటి నుంచి బయటకు వచ్చిన సమయంలో వెంబడించి దాడి చేసి కొట్టినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ముగ్గురు నిందితులను నవంబర్ 20న వికారాబాద్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో వారిని జిల్లా కారాగారానికి తరలించారు. గ్రామాల్లో పాత కక్షల పేరుతో గొడవలు సృష్టిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చట్టం తన పని తాను చేసుకుపోతుందనే విషయాన్ని ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోంది. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే వ్యక్తిగత కక్షలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నాసిరకం విత్తనాలు (వడ్లు) విక్రయించి రైతును మోసం చేసిన ఫర్టిలైజర్ దుకాణ యజమానిపై ,క్రిమినల్ కేసు నమోదు చేసి రైతు కుటుంబానికి న్యాయం చేయాలి.కేవీపీస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య

యాలాల్ నవంబర్ 20 ప్రజా జ్యోతి ఈ రోజు హైదరాబాద్ లో వ్యవసాయ కమిషనర్ మరియు సంచాలకుల వారి కార్యాలయం తెలంగాణ ప్రభుత్వం అగ్రికల్చర్ డైరెక్టర్ డాక్టర్ బీ గోపి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప మాట్లాడుతూ దేవనూరు గ్రామానికి చెందిన మంత్రి ఎల్లప్ప, దేవనూరు గ్రామం, యాలాల మండలం. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఆయనకు దేవనూరు గ్రామ శివారులోని సర్వే నంబర్ 66 మరియు 67 లలో మొత్తం 6 ఎకరాల వ్యవసాయ భూమి కలదు.ఈ ఖరీఫ్/రబీ సీజన్‌లో వరి సాగు నిమిత్తం లక్ష్మి నరసింహ స్వామి సీడ్స్,ఫెస్టిసైడ్,గంజి జఎ క్యాంప్లెక్స్,జజ× రోడ్ తాండూర్ వికారాబాద్ జిల్లా నుండి లిడ్రీం పేరు /అన్నపూర్ణ రి రకానికి చెందిన వరి విత్తనాలను (వడ్లు) కొనుగోలు చేయడం జరిగింది అన్నారు.

ఆ విత్తనాలను నా 6 ఎకరాల పొలంలో నాటిన నాటినుండి,వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎరువులు,పురుగుమందులు వేసి ఎంతో కష్టపడి సాగు చేయడం జరిగింది. అయితే,సదరు ఫర్టిలైజర్ యజమాని నాకు నాసిరకం విత్తనాలు విక్రయించడం వలన పంట సరిగ్గా ఎదగలేదు మరియు గింజ పట్టక అసలు దిగుబడి రాలేదు.దీనివల్ల మధ్యతరగతి రైతు పెట్టుబడి పెట్టిన లక్షలాది రూపాయలు నష్టపోయి,తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయడం,రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నాసిరకం విత్తనాలు అమ్ముతూ మోసాలకు పాల్పడుతున్న సదరు ఫర్టిలైజర్ దుకాణ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అన్నారు

కావున,దయచేసి తమరు పొలాన్ని (సర్వే నంబర్ 66,67) క్షేత్రస్థాయిలో పరిశీలించి,నాకు జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయగలరు. అలాగే,నాసిరకం విత్తనాలు విక్రయించిన ఫర్టిలైజర్ యజమాని లైసెన్స్ రద్దు చేసి, అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి నాకు న్యాయం చేయవలని అన్నారు.ఈ



కార్యక్రమం లో రైతులు మంత్రి ఎల్లప్ప,పిట్ల లక్ష్మప్ప,తదితరులు పాల్గొన్నారు

ధారూర్ మెథడిస్ట్ జాతర ఆదాయం ఏమవుతోంది.





కోట్లలో కానుకలు భక్తులకు కనీస వసతులేవీ

నిర్వాహకులను ప్రశ్నిస్తున్న భక్తులు

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 19(ప్రజా జ్యోతి): వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ధారూర్ మెథడిస్ట్ జాతరకు ఏటా వేలాది మంది భక్తులు తరలివస్తూ మొక్కులు చెల్లించుకుని కానుకలు సమర్పిస్తున్నారు. ఈ కానుకల ద్వారా భారీ ఆదాయం సమకూరుతున్నప్పటికీ, జాతర ప్రాంగణంలో కనీస మౌలిక వసతులు కనిపించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులకు సరైన తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడంలో లోపాలు కనిపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతర ముగిసిన తర్వాత పేరుకుపోయిన చెత్తను తొలగించే భారం సైతం గ్రామపంచాయతీపైనే పడుతోందని చెబుతున్నారు. కానుకల లెక్కలేవీ..? భక్తులు సమర్పిస్తున్న కానుకల ద్వారా ఏటా ఎంత ఆదాయం వస్తోంది ఆ సొమ్మును ఎక్కడ, ఏ అవసరాలకు ఖర్చు చేస్తున్నారు? జాతర అభివృద్ధికి ఎంత కేటాయిస్తున్నారు? అనే వివరాలు బహిరంగంగా వెల్లడించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆదాయ, వ్యయాల లెక్కలను పారదర్శకంగా ప్రకటించడంతో పాటు ఆడిట్ నిర్వహించాలని కోరుతున్నారు. జవాబుదారీ ఎవరు..? జాతర నిర్వహణ బాధ్యత ఎవరిది? భక్తుల కానుకల వినియోగంపై పర్యవేక్షణ చేసేది ఎవరు? ఆదాయం సమకూరుతున్నప్పుడు కనీస సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ అంశాలపై సంబంధిత నిర్వాహకులు, అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. వందేళ్ల చరిత్ర కలిగిన



జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. కానుకల ఆదాయానికి పూర్తి లెక్కలు ప్రకటించి, నిధులను జాతర అభివృద్ధికి వినియోగించాలి. భక్తుల విశ్వాసంతో సమర్పించిన ప్రతి రూపాయికీ జవాబుదారీతనం ఉండాలి. జాతరకు వచ్చే ఆదాయం జాతర అభివృద్ధికి ఎప్పుడు ఉపయోగపడుతుంది అన్నదే భక్తుల ప్రధాన ప్రశ్న.

చౌడాపూర్ మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన

అర్హులైన ప్రతి కుటుంబం పథకంలో నమోదు చేసుకోవాలి

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 20 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై చౌడాపూర్ మండలంలోని నీరసబ్ తండా,మల్కాపూర్,ఈర్లవాగు తండా గ్రామాల్లో శుక్రవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు కార్యక్రమంలో వివరించారు.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు పథకం వివరాలను తెలియజేస్తూ,అర్హులైన కుటుంబాలు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో ఒక సంపాదించే వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నట్లు తెలిపారు.బీమా పొందిన వ్యక్తి మరణిస్తే నామినీకి రూ.5 లక్షలు అందుతాయని వివరించారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన తెలంగాణకు చెందిన అర్హులైన వ్యక్తులు ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని,బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని,లబ్ధిదారులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని,ఆసక్తి గల అర్హులు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లేదా ప్రత్యేక నమోదు శిబిరాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నమోదు సమయంలో ఆధార్ కార్డు,కుటుంబ సభ్యుల వివరాలు,బీమా పొందే వ్యక్తి వివరాలు,నామినీ ఆధార్ తదితర వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల అధికారి ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, సర్పంచులు నారాయణ,నవీన్ కుమార్, లావణ్య, రామాంజనేయులు, సవిత,రాజు,ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, చింగు నాయక్,మాన్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి,సలీమ్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య,దామోదర్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాము,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సిములు,యాదయ్య,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత భరోసా!

చంద్రయాన్‌పల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం



మోమిన్ పేట్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని చంద్రయాన్‌పల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ యాదవ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సురేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కుటుంబాల ఆర్థిక భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్, గ్రామ అధ్యక్షుడు హషం అహ్మద్, ఉపసర్పంచ్ వెంకటేశం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, నర్సింహులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవాంధ్గి గ్రామంలో భూ రీసర్వే కొనసాగింపు

రోజుకు 40 నుంచి 50 ఎకరాల భూమి సర్వే.. పట్టాదారులు పాస్‌బుక్కులు సిద్ధంగా ఉంచుకోవాలి



బషీరాబాద్, నవంబర్ 20, ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని నవాంధ్గి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ రీసర్వే ప్రక్రియ కొనసాగుతోంది. గ్రామంలోని సర్వే నంబర్లు 75 76, 98, 89, 100లో శుక్రవారం సర్వేయర్ ప్రభాకర్, జీపీఓ బందప్ప, వెంకటయ్య, శామప్ప ఆధ్వర్యంలో భూముల రీసర్వే చేపడుతున్నారు.ఈ సందర్భంగా సర్వేయర్ ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో దశలవారీగా భూముల రీసర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు 40 నుంచి 50 ఎకరాల వరకు భూమిని సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. భూముల రీసర్వే సమయంలో పట్టాదారులు తమ పట్టా పాస్‌బుక్కులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపట్టాదారుడు నర్సింలు తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్ హెచ్ఐవి నియంత్రణలో వికారాబాద్‌కు జాతీయ గుర్తింపు

- 95-95-95 లక్ష్యాల సాధనతో 'సురక్షిత్' హోదా డిసెంబర్ 1న ఢిల్లీలో సత్కారం



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 20(ప్రజా జ్యోతి): హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో వికారాబాద్ జిల్లా జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు సాధించింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష' కార్యక్రమంలో భాగంగా, అంతర్జాతీయ 95-95-95 లక్ష్యాలను సాధించి 'సురక్షిత్ స్టేటస్'ను దక్కించుకుంది. ఈ ఘనతకు గుర్తింపుగా డిసెంబర్ 1న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకల్లో వికారాబాద్ జిల్లాను కేంద్ర ఆరోగ్య శాఖ సత్కరించనుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, కు కేంద్ర ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ రితు శర్మ అధికారిక ఆహ్వానం పంపించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారులను కూడా ఆహ్వానించారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి మెరుగైన వైద్య సేవలు, వ్యాధిపై అవగాహన, నియంత్రణ చర్యలు, ప్రభుత్వ లక్ష్యాల సాధనలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, క్షేత్రస్థాయి కార్యకర్తల సమిష్టి కృషికి ఈ జాతీయ గుర్తింపు నిదర్శనంగా నిలిచింది. ఈ విజయాన్ని హెచ్ఐవి ఎయిడ్స్ తో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం చేస్తూ, జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో కృషి చేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మున్సిపల్ కమిషనర్ సాహితి రెడ్డి

కొత్తూరు నవంబర్ 20 (ప్రజా జ్యోతి) నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ లోని 11వ వార్డులో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ జీవిత బీమా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమొని దేవేందర్ ముదిరాజ్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినట్లయితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందిస్తారని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయసున్న కుటుంబ సభ్యుల్లో ఒక్కరికి మాత్రమే ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. బీమా పొందే వ్యక్తి నామినీ పేరును తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిల్కమర్రి నరసింహ, కాంగ్రెస్ పార్టీ



నాయకుడు చింత సాయి తేజశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా భరోసా!

కుటుంబ పెద్దకు ఏమైనా జరిగితే.. ఆపన్నహస్తంగా ఇందిరమ్మ బీమా కుటుంబ సంపాదనపరుడు మరణిస్తే నామినీకి రూ.5 లక్షల పరిహారం ప్రభుత్వమే బీమా

ప్రీమియం చెల్లింపు నెల రోజుల్లోగా నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం అర్హులంతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కాలే యాదయ్య





చేవెళ్ల, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోకుండా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. కుటుంబ సంపాదనపరుడి మరణంతో భార్యాపిల్లలు రోడ్డున పడకుండా రూ.5 లక్షల బీమా పరిహారం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని కేజీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ఆయన పథకాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రతి కుటుంబానికీ ఆర్థిక రక్షణ

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సంపాదనపరుడి పేరున ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. బీమా పొందిన వ్యక్తి సహజంగా లేదా ఆకస్మికంగా మరణిస్తే నామినీకి రూ.5 లక్షల పరిహారం అందుతుందని వివరించారు. ఇప్పటికే రైతులు, గీత, చేనేత, నిర్మాణ రంగ కార్మికులకు వివిధ బీమా పథకాలు అమలులో ఉన్నాయని, వాటి పరిధిలోకి రాని కుటుంబాలకు కూడా బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.

నెల రోజుల్లో నమోదు పూర్తి చేయాలి

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక బృందాల ద్వారా నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి బృందంలో మండల స్థాయి అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్, హెల్ప్‌డెస్క్ ఇన్‌ఛార్జి ఉంటారని తెలిపారు. నమోదు పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, అర్హులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తీసుకొని శిబిరాలకు హాజరుకావాలని సూచించారు. జిల్లాలో నెల రోజుల్లోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించాలని కోరారు.

బీమాతో కుటుంబానికి భద్రత

అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి మరణిస్తే భార్యాపిల్లలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని తెలిపారు. బీమాపై ప్రజల్లో ఉన్న అపోహలు, సంకోచాలను పక్కనపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు జీవిత బీమా ఎంతో అవసరమని పేర్కొన్నారు.

అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా, భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యమన్నారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోకుండా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. సాధారణంగా జీవిత బీమా కోసం ఏటా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, ఈ పథకంలో కుటుంబ యజమాని పేరున ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి

పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి హేయమైన చర్య!

దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలి!

సిఐటియు జిల్లా కార్యదర్శి డి జగదీష్ డిమాండ్

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో

కార్మికుల ధర్నాతో ఎక్కడికక్కడే నిలిచిన వాహనాలు

నేడు రేపు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో నిరసనలు



ఇబ్రహీంపట్నం నవంబర్ 20 ప్రజాజ్యోతి:
నల్లగొండలో పారిశుద్ధ్య కార్మికురాలి పై దాడి హేయమైన చర్య అని, నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డి జగదీష్ డిమాండ్ చేశారు. దాడికి నిరసిస్తూ ఇబ్రహీంపట్నం సిఐటియు కార్యదర్శి చింతపట్ల ఎల్లేష ఆధ్వర్యంలో, అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన రాస్తారోకో కార్యక్రమానికి జిల్లా నాయకులు హాజరయ్యారు. నేడు, రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని తెలంగాణ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపునిచ్చిందని, జిల్లా కార్యదర్శి డి జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.... నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో 45 వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న దళిత మహిళ చందుపట్ల రమణ (45)పై దాడి చేసిన బాలకృష్ణ అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని, తెలంగాణ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఇబ్రహీంపట్నం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. ఈ దుర్మార్గమైన దాడిని నిరసిస్తూ నవంబర్ 21 , 22 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు.
నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న చందుపట్ల రమణ చెత్త సేకరిస్తున్న సమయంలో ట్రాక్టర్‌పై నిలబడి చెత్తను అందుకునే క్రమంలో ఇసుకతో నిండిన బస్తాను పైకి ఎత్తలేకపోయిందని, దీంతో ఆగ్రహానికి గురైన బాలకృష్ణ అనే వ్యక్తి ఆమెను కులం పేరుతో, అసభ్య పదజాలంతో దూషిస్తూ సెంట్రింగ్ కర్రతో కాళ్లపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టాడు. పక్కనే ఉన్న ప్రజలు అడ్డుకున్నప్పటికీ వినకుండా తిరిగి దాడి చేసేందుకు ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

పేద దళిత మహిళ పై ఇంతటి దాష్టికం...

రోజువారీ కూలీ పనిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న ఒక పేద దళిత మహిళపై ఇంతటి దాడికి పాల్పడటం అమానవీయమైన చర్యని, పారిశుద్ధ్య కార్మికులంటే చిన్నచూపు చూస్తూ, వారు ఏమీ చేయలేరనే అహంకారంతోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బాధితురాలిని ఉద్దేశించి అవమానకరమైన మాటలతో దూషించడంతో పాటు, నిందితుడి తల్లి కూడా దుర్భాషలాడినట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన ప్రధాన నిందితుడితో పాటు దూషణలకు పాల్పడిన వారిపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి తగిన న్యాయం చేయడంతో పాటు, ఆమెకు మెరుగైన వైద్యం, భద్రత కల్పించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులపై దాడులు పునరావృతం కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, నిందితులను తక్షణమే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసులు



నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగిందని సిఐటియూ జిల్లా కార్యదర్శి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బి సామేల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యెలమోని స్వప్న, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశా, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య, కార్యదర్శి బండారి యాదయ్య, ఉపాధ్యక్షులు కప్పాటి రాజు, మున్సిపల్ వర్కర్స్ పంది యాదయ్య, మల్లెల మల్లేష్, ఎల్క యాదగిరి, దానయ్య, శ్రీను, బుగ్గరాములు, కళమ్మ, రమాదేవి, జంగమ్మ, గాలమ్మ, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల

కేసు నమోదు చేసిన ఎస్సై విట్టల్ రెడ్డి



యాలాల నవంబర్ 20 ప్రజా జ్యోతి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న డాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు . శుక్రవారం తెల్లవారుజామున మండల పరిధిలోని కాగ్న నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఓ టాక్టర్ అగ్గనూరు గ్రామానికి సంబంధించింది, మరో ట్రాక్టర్ సంగం కుర్దుకు సంబంధించింది గా గుర్తించామని తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెండు ట్రాక్టర్ల డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు. అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.

గాజులరామారం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి -- అధికారులకు జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఆదేశాలు



కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐ .ఏ .ఎస్ గాజులరామారం సర్కిల్ 57 పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దేవేందర్ నగర్‌లోని హిందూ మరియు క్రిస్టియన్ శ్మశాన వాటికలను అధికారులు పరిశీలించారు. పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు మరియు పచ్చదనం (గ్రీనరీ) పనులను తక్షణమే పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ గ అధికారులను ఆదేశించారు. అనంతరం గాజులరామారంలోని జన్నురం కాలనీలో కొనసాగుతున్న పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్ చుట్టూ మిగిలి ఉన్న ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అలాగే పచ్చదనం పెంపుదల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో జోనల్ కమిషనర్ పాటు డిప్యూటీ కమిషనర్ (డీసీ) వెంకట్రాములు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ) గోవర్ధన్ ,డే .ఈ ఈ (ఎస్ డబ్ల్యు ఎం) నిఖిల్ రెడ్డి , ఏసీపీ సుమిత్ర ,డే .ఈ ఈ (ఇంజిగ్) మహదేవ్ అనురాగ్ , యూ బి డి మేనేజర్ విజయరాణి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు.. పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి) గాజులరామారం పరిధిలోని శ్రీ నల్లగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న కార్తీక పౌర్ణమి వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి దైవకృపకు పాత్రులు కావాలని కోరారు.అదేవిధంగా కార్తీక పౌర్ణమి రోజున దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం కూడా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కే కే ఎం ట్రస్ట్ చైర్మన్ మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , పాండు గౌడ్ మరియు కూన జై కుమార్ గౌడ్ దేవస్థాన కమిటీ సభ్యులు ఇంద్ర సేన గుప్తా, ఇంద్ర సేన రెడ్డి, శ్రీరాములు, ఆర్.యాదగిరి, నరసింహ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ నవంబర్ 20(ప్రజా జ్యోతి)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ డెంటల్ హాస్పిటల్‌ను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలను అందిస్తూ, వారి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, సర్కిల్ జనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్, ఎస్వీ సురేందర్ రెడ్డి, బొబ్బా శ్రీనివాస్, కట్టా సుందర్, శ్రీకాంత్ యాదవ్, స్థానిక నాయకులు, ఆసుపత్రి నిర్వాహకులు డా. బాలాజీ కేతినేని తదితరులు పాల్గొన్నారు.అనంతరం గండిమైసమ్మలోని లక్ష్మీ గణపతి కమ్యూనిటీ హాల్‌లో గండిమైసమ్మ బీఆర్ఎస్ నాయకులు కుసుమ శ్రీనివాస్ రావు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

జర్నలిస్టుల ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం

టీడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో ఇళ్ళస్థలాల సాధనకై జర్నలిస్టుల ధర్నా





శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని,ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని,ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... పేద ప్రజల మాదిరిగా జర్నలిస్టులు కూడా పేదలేనని, వీరికి కూడా ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ధర్నా కు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం 18 ఏళ్ళుగా సొసైటీ పోరాడుతుందని,గత ప్రభుత్వాలు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టు సంఘం పేరుతో కొందరు సోకాల్డ్ జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చర్యలను సహించేదిలేదని ఆయన హెచ్చరించారు.గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షురాలు హేమ సుదర్శన్,జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ గౌడ, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా,నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, సీనియర్ మహిళా జర్నలిస్టు ప్రియా చౌదరి తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు.ఇంకా ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కుంచం శ్రీనివాస్, వి.రవికుమార్,ఎం. రవికుమార్,సొసైటీ డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, వీరేశం, మహిళా జర్నలిస్టులు సీబీ లక్ష్మీ, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

మదినగూడలో అవుట్లెట్ సమస్యను పరిశీలించిన పిఎసి చైర్మన్ గాంధీ





శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ సాయి నగర్ కాలనీ లో నెలకొన్న ఔట్ లెట్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జలమండలి అధికారులు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...సాయి నగర్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ ఔట్ లెట్ సమస్య కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని,పనులు త్వరలోనే చేపడుతున్నామని,ప్రజల ఇబ్బందులను, కాలనీ వాసుల సమస్యను దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.డ్రైనేజీ ఔట్ లెట్ సరిగ్గా లేక కాలనీ ముంపుకు గురి అవుతుంది అని,నిత్యం డ్రైనేజీ పొంగి పొర్లుతూ ప్రజలు,కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని,పక్కా ప్రణాళికలు వేసుకొని పనులు ప్రారంభించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని,త్వరితగతిన పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని,సాయి నగర్ కాలనీ లో ప్రశాంత వాతావరణం తీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేశారు ఔట్ లెట్ వలన మళ్ళీ డ్రైనేజీ సమస్య పునరావృతం కాకుండా ఔట్ లెట్ నిర్మాణంచేపట్టాలని,యుజిడి ఔట్ లెట్ నిర్మాణం పనుల పై జలమండలి అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, చందానగర్ డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.ఆఈ కార్యక్రమంలో అధికారులు బిజీఎం నారాయణ,మేనేజర్ శిరీష,నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నాగరాజు,నరేందర్ బల్ల,స్వామి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దేవుని పడకల్ లో చరిత్రాత్మక ఘట్టం. .ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు గవర్నర్ శంకుస్థాపన





దళారుల దోపిడీకి చెక్.. రైతు చేతిలోనే ధర!

తలకొండపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి) రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను రైతులే స్వయంగా నిర్ణయించుకునే స్థాయికి ఎదగాలని,అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లూ ఇంద్రసేనారెడ్డి అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో మహేశ్వర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ...రైతు కేవలం పంట పండించడంతోనే ఆగిపోకూడదని,పంటను ప్రాసెస్ చేసి,విలువ జోడించి,మార్కెట్ లో తన ధర తానే నిర్ణయించే స్థాయికి రైతులు ఎదగాలని అన్నారు.అప్పుడే దళారుల దోపిడీ తగ్గుతుందని,రైతుకు న్యాయమైన లాభం దక్కుతుందని తెలిపారు.మహేశ్వర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లాంటి సంస్థలు దేశంలోనే ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షించారు.గుజరాత్ కో-ఆపరేటివ్ సొసైటీలను ఆదర్శంగా తీసుకుని రైతులు సంఘటితంగా సాగు చేయాలని సూచించారు.ఒక్కో రైతు ఒంటరిగా ఉంటే మార్కెట్ లో మోసపోతాడని,సంఘటితంగా ఉంటేనే ప్రభుత్వ పథకాలు,బ్యాంకు రుణాలు,మార్కెటింగ్ సౌకర్యాలు సులభంగా అందుతాయని అన్నారు.నరేంద్ర మోదీ సూచించినట్లు ప్రతి రైతు సాయిల్ హెల్త్ కార్డు పొందాలని,భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేయాలని అన్నారు.నేల స్వభావాన్ని తెలుసుకుని పంట వేస్తేనే ఎరువుల ఖర్చు తగ్గి,దిగుబడి పెరుగుతుందని తెలిపారు.రైతు సంఘాలు,సొసైటీలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని,వాటిపై అవగాహన పెంచుకుని ప్రతి రైతు లబ్ధి పొందాలని కోరారు.దేశ వంట నూనెల అవసరాల్లో సుమారు 50 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. దిగుమతులపై ఆధారపడకుండా స్వదేశంలోనే నూనెగింజల ఉత్పత్తిని పెంచాలని,పామాయిల్ సాగును ప్రోత్సహించాలని సూచించారు.దేవుని పడకల్ లాంటి గ్రామాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు.కరువు పరిస్థితులను అధిగమించేందుకు నీటిని పొదుపుగా వినియోగించి,ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు, ప్రోత్సాహం కల్పించాలని ,రైతుల నమ్మకమే సంస్థకు పెట్టుబడిగా ఉండాలని సూచించారు.స్థానికంగా మార్కెటింగ్ విస్తరించాలని,విలువ ఆధారిత ఉత్పత్తులు,ప్రాసెసింగ్ ద్వారా రైతులకు ఆదాయం కల్పించాలని పేర్కొన్నారు.దేవుని పడకల్ గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు చేస్తుందని,ఈ యూనిట్ ద్వారా రైతులు తమ పంటకు మంచి ధర పొందడంతో పాటు,గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు వై. ఉపేందర్ రెడ్డి,పి.వెంకట్ రెడ్డి,బి.శ్రీనివాస్ రెడ్డి,నల్లూ అశోక్ రెడ్డి,ఎల్.రంజిత్ కుమార్ రెడ్డి,బి.సరళా దేవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,మాజీ వ్యవసాయ శాఖ మాత్యులు చిన్నా రెడ్డి,ముల్నూర్ రూరల్ బ్యాంక్ ప్రెసిడెంట్,ఎక్స్ ఎమ్మెల్యే ఏ.వుషణ్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు టి.ఆచారి,ఎక్స్ బ్యాంక్ కో-ఆపరేటివ్ చైర్మన్,బార్ కౌన్సిల్ చైర్మన్ అనంత నరసింహారెడ్డి,ఫార్మర్ అడ్వకేట్ జనరల్ తీలం గాణ దేశాయి ప్రభాకర్ రెడ్డి,షేర్ హోల్డర్లు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇనార్బిట్ మాల్‌లో నవంబర్ 28 నుంచి బిఎఫ్ఎఫ్ షాపింగ్ వేడుక

హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) : బ్లాక్ ఫ్రైడే సందర్భంగా సైబరాబాద్ ఇనార్బిట్ మాల్‌లో నవంబర్ 28 నుంచి 30 వరకు 'బిఎఫ్ఎఫ్-బెస్ట్ ఫ్రైడే ఫరెవర్' షాపింగ్ వేడుక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ షాపర్స్ స్టాప్, లైఫ్‌స్టైల్, హెచ్ అండ్ ఎం, ఎం అండ్ ఎస్, డెకాథ్లాన్, సూపర్‌డ్రై, ఫరెవర్ న్యూ, ఆల్డో, సెఫోరా, మోకోబారా, అర్మానీ ఎక్స్ఛేంజ్ తదితర బ్రాండ్ల ఫ్యాషన్, బ్యూటీ, ఫుట్‌వేర్, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

బస్తీ దవాఖానలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

. వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.. సమయపాలన పాటించాలి: శ్రీగణేష్



బోయిన్ పల్లి, నవంబరు 20.(ప్రజా జ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం నందమూరి నగర్‌లోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్యం కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవలు, ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగాలని, రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం: రవికుమార్ యాదవ్

యువత నషాకు దూరంగా ఉండాలి



శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): ఈ ఆదివారం ఉదయం 6 గంటల నుండి నషా ముక్త్ భారత్ -- డ్రగ్స్ రహిత భారతదేశం అనే నినాదంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమై హైటెక్స్ మెయిన్ గేట్ వరకు కొనసాగనున్న సైక్లింగ్ రైడ్ లో యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సైక్లింగ్ ఔత్సాహికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.నషా ముక్త్ భారత్ నినాదంతో అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైక్లింగ్ రైడ్ కు పోస్టర్ ను విడుదల చేసిన..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22-11-2026,ఆదివారం ఉదయం 6 గంటల నుండి నషా ముక్త్ భారత్ -- డ్రగ్స్ రహిత భారతదేశం నినాదంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమై హైటెక్స్ మెయిన్ గేట్ వరకు కొనసాగనున్న సైక్లింగ్ రైడ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, మాదకద్రవ్యాల వ్యసనం యువత జీవితాలను,కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ చేపడుతున్న ఈ సైక్లింగ్ రైడ్ అభినందనీయమని తెలిపారు,ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సైక్లింగ్ ఔత్సాహికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీశైలం కురుమ,రాజు శెట్టి, రాజశేఖర్,సిద్దు, శ్రీను,ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పేపర్స్ అందచేసిన ఆకారపు అరుణ్ పటేల్

వెంక రెడ్డి నగర్ డివిజన్లో 854 మందికి చేయూత పింఛన్



ఉప్పల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): శుక్రవారం వెంకట్ రెడ్డి నగర్ కాలనీ బస్ స్టాప్ వద్ద చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అర్హులైన దివ్యాంగులు, వితంతువులకు కొత్త పెన్షన్ పత్రాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఈనెల 26న అందరి ఖాతాల్లో పెన్షన్ డబ్బులు జమ అవుతాయి, ఇంకా ఎవరికైనా రాకపోతే ఇప్పించే బాధ్యత నాది అని మాట ఇచ్చిన ఆకారపు అరుణ్ పటేల్. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నామ్ రాజ్ రెడ్డి బాలయ్య అరుణ్ సాయి నరేష్ రఘు భాను మట్ట అంజయ్య పాషా నవీన్ చోటా లక్ష్మి విజయ ధనలక్ష్మి పావని సునీత అనిత శోభ కిరణ్మయి యాకమ్మ రాధిక పాల్గొన్న కాలనీ వాసులకు, లబ్ధిదారులకు, డివిజన్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన అరుణ్ పటేల్.

పేదింట సొంతింటి కలకు ఇందిరమ్మ భరోసా!





ఊరెళ్లలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి): పేదింట సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డులో బండ్ల యశోద శ్రీశైలం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత గూడు ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం, ఆర్థిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారులు తమ నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇల్లు అనేది ప్రతి పేదవాడి జీవితకాల స్వప్నమని, ఆ కల సాకారమైనప్పుడు ఆ కుటుంబంలో కలిగే ఆనందం వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, కృష్ణ నాయక్, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, ఫరీన్ ఖదీర్ పాషా, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచులు జంగీర్, శివకుమార్ సెట్, శ్రీ పాల్, మున్సిపల్ మైనార్టీ ఉపాధ్యక్షులు షరీఫ్ ఖాన్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గని, కె విష్ణు, ఎండి యూసఫ్, యు నందం, ఎండి యూనస్, కె శ్రీపాల్, మంగలి శ్రీనివాస్, మంగలి సతీష్, అనిల్, షకీల్, మహబూబ్, అఫ్రోజ్, వంశీ, బీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం 7వ రోజు

ప్రభుత్వ కార్యాలయాలు,క్రీడా సముదాయాలు, కమ్యూనిటీ హాళ్లలో ప్రత్యేక పారిశుధ్య పనులు

శేరిలింగంపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా,శుక్రవారం, నవంబర్ 20, 2026న 7వ రోజు పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు,క్రీడా సముదాయాలు కమ్యూనిటీ హాళ్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలోని వివిధ ప్రభుత్వ సంస్థలు,ప్రజా వినియోగ కేంద్రాలు,కమ్యూనిటీ సదుపాయాల్లో పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు.ఆయా ప్రాంగణాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శుభ్రపరిచే,నిర్వహణ చర్యలు చేపట్టారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలో మొత్తం 88 ప్రభుత్వ కార్యాలయాలు,73 కమ్యూనిటీ హాళ్లు మరియు 25 క్రీడా సముదాయాల్లో పారిశుధ్య పనులు నిర్వహించారు.అదనంగా, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న,పరిసరాల పరిశుభ్రతకు ఆటంకంగా మారుతున్న 13 నిరుపయోగంగా వదిలివేయబడిన వాహనాలను తొలగించారు. తద్వారా చెత్త పేరుకుపోయే ప్రాంతాలను నివారించడంతో పాటు బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు.ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా ప్రాంగణాలు,కమ్యూనిటీ హాళ్లలో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరచడం,చెత్త పేరుకుపోకుండా నివారించడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.సైబరాబాద్ పరిధిలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేందుకు క్రమం తప్పకుండా పర్యవేక్షణ, సమన్వయంతో కూడిన క్షేత్రస్థాయి చర్యలు మరియు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తామని సీఎం సి పునరుద్ఘాటించింది.అదేవిధంగా, నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు



పౌరులు, ప్రభుత్వ సంస్థలు, కమ్యూనిటీ సంఘాలు పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని సిఎంసి విజ్ఞప్తి చేసింది.

బీద కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

పడకల్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తలకొండపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి) రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా ప్రారంభించారు.మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఇందులో భాగంగా తలకొండపల్లి మండలంలో పడకల్ గ్రామాన్ని ఎంపిక చేయడం గ్రామస్తులకు ఎంతో గర్వకారణమని గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాలకు జీవిత బీమా ఎంతో భరోసానిస్తుందని అన్నారు.కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా,కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా నిలదొక్కుకోవడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కవరేజీ లభిస్తుందని,దీని కోసం లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని,ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఇది పేద కుటుంబాలకు నిజమైన భరోసా అని అన్నారు.ప్రతి కుటుంబం బీమా పరిధిలోకి రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పడకల్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైతే మండలంలోని అన్ని గ్రామాలకు,తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని విస్తరిస్తామని ఆయన స్పష్టం చేశారు.గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరి లబ్ధి పొందాలని, ఎవరూ మిగిలిపోకుండా చూడాలని అధికారులకు సూచించారు.బీమా పథకం గురించి గ్రామంలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు తెలియజేయాలని కోరారు.ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణించినా, ప్రమాదవశాత్తు అంగవైకల్యం పొందినా కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందని, దీంతో పిల్లల చదువులు, కుటుంబ పోషణ ఆగిపోకుండా ఉంటుందని అధికారులు వివరించారు. గ్రామంలో ప్రతి ఇంటి సర్వే చేసి, అర్హుల జాబితా తయారు చేసి నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు.పడకల్ గ్రామం ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుంటోందని, ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.గ్రామస్తులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ అంకం రాజు, డిఎల్పిఓ



సాంబిరెడ్డి, ఎంపీడీవో సీతారామమ్మ, డిటి రాజశేఖర్ రెడ్డి, ఎంఈఓ చాంప్లా నాయక్, ఉప సర్పంచ్ రాఘవేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, తలకొండపల్లి మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, ఎఎంసీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాచారంలో ఏ ఎం ఈ వై ఏ ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం, హెచ్ఎంటీ నగర్, బాపూజీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఎం ఈ వై ఎ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఫిజియోథెరపీ కేంద్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వెన్ననొప్పి, నరాల సంబంధిత సమస్యలు, ప్రమాదాల అనంతరం పునరావాస చికిత్స అవసరమైన వారికి ఇటువంటి కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఎప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులో ఉంచుతూ, సేవాభావంతో ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బొంగోని సరిత బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మెట్టు రవీందర్ గౌడ్



ఎల్బీనగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) బండ్లగూడ పరిధిలోని ఫత్తులగూడ శ్రీరామనగర్ కాలనీలో ఈరోజు నిర్వహించిన శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్టు రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండుగగా వేడుకలు ఘనంగా జరిగాయి.

యువతి ఆత్మహత్య కేసులో నిందితుడు కిరణ్ కుమార్ అరెస్ట్



ఘట్‌కేసర్,నవంబర్ 20 (ప్రజా జ్యోతి): ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన ఐశ్వర్య (22) ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటనలో నమోదైన కేసుకు సంబంధించి నిందితుడు జామ కిరణ్ కుమార్‌ను ఘట్‌కేసర్ పోలీస్ బృందం శుక్రవారం రోజున అరెస్ట్ చేసింది.మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించి,ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా మృతురాలికి నిందితుడితో ఉన్న ప్రేమ సంబంధం,వివాహ ప్రతిపాదనకు సంబంధించిన వివాదంపై పోలీసులు ఆధారాలు సేకరించారు.విచారణలో లభించిన సమాచారం మరియు సేకరించిన ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, చట్టప్రకారం తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టారు.ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు సీఐ కిరణ్ తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

జర్నలిస్టుల ధర్నాలో ఎమ్మెల్సీ ప్రఫెసర్ కోదండరాం

ఇళ్ళస్థలాల సాధనకై ధర్నా చేసిన జర్నలిస్టులు





ఉప్పల్, నవంబర్ 20: (ప్రజాజ్యోతి): జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని,ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, పేద ప్రజల మాదిరిగా జర్నలిస్టులు కూడా పేదలేనని, వీరికి కూడా ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ధర్నా కు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం 18 ఏళ్ళుగా సొసైటీ పోరాడుతుందని, గత ప్రభుత్వాలు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టు సంఘం పేరుతో కొందరు సోకాల్డ్ జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చర్యలను సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షురాలు హేమ సుదర్శన్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ గౌడ, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా, నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, సీనియర్ మహిళా జర్నలిస్టు ప్రియా చౌదరి తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కుంచం శ్రీనివాస్, వి. రవికుమార్, ఎం. రవికుమార్,సొసైటీ డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, వీరేశం, మహిళా జర్నలిస్టులు సీబీ లక్ష్మీ, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా అందేలా చర్యలు తీసుకోవాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై హబ్సిగూడలో కమిషనర్ సమీక్ష





ఉప్పల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని హబ్సిగూడలో 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలు తీరును కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ , ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ఐఏఎస్,ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆనంద్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పథకానికి అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గుర్తించి, వారి వివరాలను సరిచూసుకోవాలని అధికారులకు సూచించారు. పథకం లక్ష్యాలు, ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన కుటుంబాలన్నీ నమోదు ప్రక్రియలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా, పథకం నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన వారందరికీ చేరవేయడం లక్ష్యంగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని కమిషనర్ సూచించారు.
కుటుంబ భద్రతకు భరోసా,సామాజిక సంక్షేమానికి బలోపేతం.

బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా మధుయాదవ్

మధును సన్మానించిన జిల్లా అధ్యక్షుడు అభినవ్ గౌడ్ జిల్లాస్థాయి బాధ్యతకు ఎదిగిన మధు యాదవ్

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదగడం హర్షణీయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న మధు ప్రస్థానం



యాచారం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కుర్మిద్దకు చెందిన పంతం మధుయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బుర్ర అభినవ్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అభినవ్ గౌడ్ మధు యాదవ్ ను సన్మానించారు. మధు యాదవ్ మాట్లాడుతూ.. ఏబీవీపీలో సుదీర్ఘకాలం పనిచేస్తూ వివిధ పదవులు, బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. ఇది తన కష్టానికి దక్కిన గుర్తింపు అని చెప్పారు. విద్యార్థి దశ నుంచి కష్టపడుతున్న తనకు తాజాగా బీజేవైఎం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామం స్తాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన మధు ప్రస్థానం గ్రామ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పలువురు గ్రామస్తులు కొనియాడారు. మధు జిల్లా స్థాయికి ఎదగడంతో గ్రామస్తులు, యువకులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తన బాధ్యతల్ని నమ్మకంతో నెరవేరుస్తానని తనకు అవకాశం కల్పించిన పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భారత్ నగర్ రహదారి సమస్యపై స్పందన. . మరమ్మతులకు అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



అల్వాల్ నవంబర్ 20(ప్రజా జ్యోతి) మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో సమాల లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లోని భారత్ నగర్ ప్రవేశ మార్గంలో దీర్ఘకాలంగా దెబ్బతిన్న రహదారి సమస్య పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా సుమారు 40 మీటర్లకు పైగా దెబ్బతిన్న రహదారిని సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌లతో కలిసి తుడిమెళ్ల మల్లికార్జున్ పరిశీలించారు. రహదారి పరిస్థితిని అధికారులకు వివరించి, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ, రహదారి అధ్వానంగా మారడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వాటర్ ట్యాంకర్లు, ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా మరమ్మతు పనులు చేపట్టి రహదారిని ప్రయాణానికి అనువుగా మార్చాలని అధికారులను కోరినట్లు తెలిపారు.అలాగే మరమ్మతు పనులు జరిగే సమయంలో స్థానిక ప్రజలు, వాహనదారులు సహకరించాలని, పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యను పరిష్కరించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని మల్లికార్జున్ స్పష్టం చేశారు.

అగాపే చిల్డ్రన్ హోమ్‌లో ఘనంగా బాలల హక్కుల దినోత్సవ వేడుకలు



ఘట్కేసర్,నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న బాలల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా,బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పోచారంలోని అగాపే చిల్డ్రన్ హోమ్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ...బాలల హక్కులు,విద్యా హక్కు,రక్షణ,ఆరోగ్యం,పోషకాహారం మరియు బాలల సంక్షేమంపై పిల్లలకు అవగాహన కల్పించారు.ప్రతి బాలుడు తన హక్కులను తెలుసుకోవడంతో పాటు విద్యను అభ్యసించి,ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగేశ్వరరావు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ...బాలలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని,ఎలాంటి వివక్ష, బాల కార్మికత్వం,బాల్యవివాహాలు మరియు బాలలపై జరిగే హింసకు గురికాకుండా రక్షణ పొందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ శాఖలు,స్వచ్ఛంద సంస్థలు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ బాలికల పర్యవేక్షణ అధికారి భవాని మాట్లాడుతూ...బాల్యవివాహాలు,బాల కార్మికత్వం మరియు బాలలపై జరిగే హింసను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,బాలల భద్రత మరియు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటపాటలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్ఐ రంగారెడ్డి,ఏ హెచ్ టి యు,ఎస్ఐ ఖలీల్ అలీ,మెడికల్ ఆఫీసర్ భాగ్యశ్రీ,అగాపే హోమ్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది,సాధన సంస్థ ప్రతినిధులు,అగాపే హోమ్ సిబ్బంది,ప్రభుత్వ బాలల సంరక్షణ గృహాల సిబ్బంది మరియు బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా మధు యాష్కీ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



ఎల్బీనగర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి) కర్మన్‌ఘాట్‌లోని శ్రీ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ఈ నెల 24న కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరుకావాలని అఖిల భారత ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్‌పర్సన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మధు యాష్కీ గౌడ్‌ను ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఎన్. లావణ్య ఆహ్వానించారు. ఈ మేరకు ఆయనకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

పారిశుద్ధ్యంపై అధికారుల కొరడా

ప్రభుత్వ కార్యాలయాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి

రోడ్డుపై నిర్మాణ వ్యర్థాలు వేస్తే జరిమానా తప్పదు

బాగ్యనగర్‌నగర్‌లో పారిశుద్ధ్య డ్రైవ్

నిబంధనలు ఉల్లంఘించిన యజమానికి ఫైన్

ఆల్విన్ కాలనీ సర్కిల్ డీసీ: చాముండేశ్వరి



కూకట్‌పల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ఆల్విన్ కాలనీ సర్కిల్ డీసీ చాముండేశ్వరి శుక్రవారం ఇతర అధికారులతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. బాగ్యనగర్‌నగర్ వార్డు 244 పరిధిలోని సర్కిల్ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మరోవైపు రోడ్డుపైనే నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు పారవేసిన యజమానిపై అధికారులు జరిమానా విధించారు.రోడ్లు చెత్త పారబోసే ప్రదేశాలు కావు అని ప్రజలకు హిత బోధన చేశారు.ప్రజా మార్గాలను వ్యర్థాల కుప్పలుగా మార్చితే కటినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరిక చేశారు. పారిశుద్ధ్యం కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ సర్కిల్-51 ఎస్ఆర్‌పీ, ఎస్ఎఫ్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వీలునామాతో వారసత్వ ఆస్తికి ఎసరు!

దత్తత పేరుతో ఫోర్జరీ పత్రాల సృష్టి?
మాజీ సైనికుడి ఫిర్యాదుతో వెలుగులోకి అక్రమాలు
వీలునామాపై సంతకాలు నకిలీవని ఫోరెన్సిక్ నిర్ధారణ
బెయిల్ షరతుల ఉల్లంఘనతో ఇద్దరికి జ్యూడీషియల్ కస్టడీ
భూమి చెట్లు నరికివేత.. హద్దుల మార్పుపైనా ఆరోపణలు
బ్యాంకు ఖాతా నుంచి రూ.19.48 లక్షలు బదిలీ చేసినట్లు ఫిర్యాదు



చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి): వారసత్వంగా రావాల్సిన ఆస్తిని కాజేసేందుకు నకిలీ దత్తత, ఫోర్జరీ వీలునామా సృష్టించారనే ఆరోపణలు చేవెళ్ల మండలం పామెన గ్రామంలో కలకలం రేపుతున్నాయి. గ్రామానికి చెందిన మాజీ సైనికుడు రామేశ్వర్‌రెడ్డి చేసిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తన తాత ప్రతాప్‌రెడ్డికి వారసులు లేరనే విషయాన్ని ఆసరాగా చేసుకుని కొందరు బంధువులు ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు.

దత్తత పేరుతో.. నకిలీ వీలునామా!

ప్రతాప్‌రెడ్డికి వారసులు లేకపోవడంతో జగన్మోహన్‌రెడ్డిని దత్తత కుమారుడిగా చిత్రీకరించి, ఆయన పేరుతో నకిలీ వీలునామా సృష్టించినట్లు రామేశ్వర్‌రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వీలునామాపై ఉన్న సంతకాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపగా.. అవి ప్రతాప్‌రెడ్డివి కావని తేలినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో జగన్మోహన్‌రెడ్డి, ఆయన భార్య సురేఖపై పోలీసులు కేసు నమోదు చేసి గతంలో అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

బెయిల్ షరతుల ఉల్లంఘన.. జ్యూడీషియల్ కస్టడీ

బెయిల్ షరతుల ఉల్లంఘన నేపథ్యంలో న్యాయస్థానం జగన్మోహన్‌రెడ్డి, సురేఖలకు వచ్చే నెల 2వ తేదీ వరకు జ్యూడీషియల్ కస్టడీ విధించినట్లు ఫిర్యాదు దారుడు తెలిపారు.

చెట్లు నరికివేత.. రూ.19.48 లక్షల బదిలీ!

వారసత్వ భూమిలోని చెట్లను నరికివేయడం, భూమి హద్దులను మార్చడం, అక్రమంగా కౌలుకు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడినట్లు రామేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. అంతేకాకుండా ప్రతాప్ రెడ్డి బ్యాంకు ఖాతా నుంచి రూ.19.48 లక్షలను బదిలీ చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల పాత్రపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. తన ఫిర్యాదుపై స్పందించి చర్యలు తీసుకుంటున్న డీజీపీ ఆనంద్, చేవెళ్ల ఏసీపీ కిషన్‌కు రామేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమార్కులతో అధికారుల దోస్తీ







ఎమ్మెల్యే అనుచరులకు దాసోహం
డీసీకి దినదిన సంపాదన?
సామాన్యప్రజలపై ప్రతాపం
ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు
ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం
అధికారం అండతో అక్రమాలకు ఊతం
సామాన్యుల గోడు వినేవారెవరు?
అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా?
ప్రజల ఫిర్యాదులపై చర్యలు తీసుకునేదెప్పుడు?
5 నెలలు గడుస్తున్నా చర్యలు శూన్యం
కింది స్థాయి అధికార్ల పై నెపం
డీసీ కి భాద్యత లేదా ?
శానిటేషన్ ఒక్కటే సరిపోద్దా ?
డీసీ తీరుపై అనుమానాలు
ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్









కూకట్ పల్లి నవంబర్ (ప్రజా జ్యోతి):-ఆల్విన్ కాలనీ సర్కిల్ వింత పోకడలకు నిలయం అయ్యింది. అర్ధబలం రాజకీయ అండ ఉంటె చాలు అధికారులు విచ్చలవిడి తనంతో రెచ్చిపోయి సామాన్యుల పై ప్రతాపం చూపిస్తున్నారు. రాజకీయ నాయకులకు డబ్బు ,పలుకుబడి ఉన్నవాళ్లకు దాసోహం అవుతున్నారు.సామాన్యుల ఫిర్యాదులను పట్టించుకున్న పాపాన పోరు. సామాన్యులు చెప్పులు అరిగేలా ఆఫీసుల చుట్టూ తిరిగిన వాళ్ళ వింత సమాధానాలు వింటే విస్మయం చెందవలసిందే. సామాన్యులు ఇచ్చిన ఫిర్యాదులకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు.అదే డబ్బు రాజకీయ నాయకుల అండ ఉంటె రాత్రికి రాత్రియే ఉటాఉటినా అధికారులు అనారోగ్యంతో ఉన్న, వారికీ కావలసిన యంత్రాలు క్షణంలో సాక్షాత్కరం అవుతాయి. అక్రమార్కులకు అధికార్ల అండ, అధికార్లకు అక్రమార్కుల లాభాల్లో వాటాలు. ఈ వింత పోకడను నేడు కొత్తగా ఏర్పాటు అయిన సీఎంఏ పరిధిలోని ఆల్విన్ సర్కిల్ డీసీ చాముండేశ్వరి తెరలేపింది. నిత్యం ప్రజా సమస్యలపైనా పని చేస్తున్నట్లు కనిపించడం తప్ప ,ఆమె ప్రజా సమస్యల కంటే పాలకుల, వాళ్ళ అనుచరుల ఘనానికి సేవలు చేయడమే ఎక్కువగా తెరపైన కనిపిస్తున్నాయని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. 5 నెలలుగా అక్రమ నిర్మాణాల పైన ఫిర్యాదు చేస్తే వాటికీ అండగా నిలబడి మారి పనులు పూర్తి చేపించిన "ధీశాలి ఆల్విన్ సర్కిల్ డీసీ" జి+2 పర్మిషన్ తీసుకొని యథేచ్ఛగా 5,6 అంతస్తులు అక్రమంగా ఎలాంటి సెట్టుబ్యాక్లూ, పార్కింగ్ స్థలం లేకుండా నిబంధనలకు చరమగీతం పడిన ఆమె లెక్కలో అవి సక్రమాలు. చర్యలు చేపట్టలేనప్పుడు ఈ మాత్రం దానికి భవన నిర్మాణాలకు ప్రభుత్వ నిబంధనలు దేనికి ?వాటిపర్యవేక్షణ పేరుతో నాటకీయత దేనికి? వాళ్ళ అక్రమ సంపాదనకు ఇంతకంటే నిలువెత్తు నిదర్శనం ఏముంటది.

ఇవి అక్రమ నిర్మాణాలు కదా?

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని సాయి నగర్ ప్లాట్ నెం.160ూ,161ూ, తులసి నగర్ 87ఽ9ూ, 86, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్సు స్టాప్ 128/జ, ప్రగతి నగర్ రోడ్ ప్లాట్ నెం.45, అడ్డగుట్ట 112/జ, హెచ్. ఏం.టి. హిల్స్ 183ఽ184, ప్లాట్ నెం.422, అడ్డగుట్ట వెస్టరాన్ పార్ట్ 101జ, ఈస్ట్రన్ పార్ట్ 102జ వీటికున్న ప్రభుత్వ నిబంధనల అనుమతులు ఎంత ? నిర్మాణాలు పూర్తి అయ్యేవరకు పాటించిన నియమాల లెక్క తేల్చేదేదెప్పుడు ?నిర్మాణాలు పూర్తిచేసుకొని గృహప్రవేశాలకు వెళ్లే ముందా? డీసీ చాముండేశ్వరి విజ్ఞతకే వదిలెయ్యాలి.

ఐదు నెలలుగా ఫిర్యాదులు

ప్లాట్ నంబర్ 422, ప్రగతి నగర్ రోడ్, 101జ, 102జ, అడ్డగుట్ట, 128/జ లాస్ట్ బస్ స్టాప్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా ఐదు నెలలుగా ఆశించిన చర్యలు కనిపించడం లేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు నెలలు అంటే అధికారులకు విచారణకు సరిపడా సమయం కాదా? ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందా? నోటీసులు ఇచ్చారా? ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చర్యలు ఎందుకు తీసుకోలేదు? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులకు లేదా?

ఎమ్మెల్యే అనుచరుల ముందు.. నిబంధనలు పక్కకా?

ప్రజాప్రతినిధుల అనుచరులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, సామాన్యుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల విధుల్లో పారదర్శకత ఎక్కడ? చట్టం అందరికీ సమానమనే సూత్రం కేవలం సామాన్యులకే పరిమితమా? పలుకుబడి ఉంటే నిబంధనలు సైతం పక్కకు తప్పుకుంటాయా? అన్న ప్రశ్నలు స్థానికులను వేధిస్తున్నాయి.

ఫిర్యాదులు ఫైళ్లలో బందీ.. నిర్మాణాలు మాత్రం పరుగులు..

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందినా చర్యల జాడ కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు నోటీసుల పేరుతో కాలం వెళ్లదీస్తున్నారా? విచారణల పేరుతో వ్యవహారాన్ని సాగదీస్తున్నారా? ఫిర్యాదుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ నిర్మాణదారులకు పరోక్షంగా వెసులుబాటు కల్పిస్తున్నారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన సమయంలో అధికారుల మౌనం ఎందుకు కొనసాగుతోందన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

డీసీ వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు

అక్రమ నిర్మాణదారులతో రహస్య మంతనాలు జరుగుతున్నాయంటూ డీసీపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరగాల్సిన అవసరం ఉంది. ఫిర్యాదులు అందినప్పటికీ చర్యలు ఎందుకు నిలిచిపోతున్నాయి? నిర్మాణాలపై నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యానికి కారణాలేమిటి? ఎవరి ఒత్తిళ్లు పనిచేస్తున్నాయి? ఆరోపణలకు సంబంధించి డీసీ తన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

దినదిన సంపాదన ఆరోపణలు.. ప్రజలకు మాత్రం దినదిన గండం..

అధికారులపై ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన ఆరోపణలు సైతం వినిపిస్తున్న నేపథ్యంలో విజిలెన్స్ లేదా సంబంధిత ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ,నిరాధారమైతే వాస్తవాలను స్పష్టం చేయావలసిన అవసరం ఉంది.అధికార్ల పదవులు ప్రజాసేవకు ఉపయోగపడాలే తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

ఫైళ్లు కాదు, వాస్తవాలు పరిశీలించండి

ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఫిర్యాదులన్నింటినీ సమగ్రంగా పరిశీలించాలి. ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను బహిర్గతం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నిర్మాణాల అనుమతులు, క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలు, నోటీసులు, తదుపరి చర్యల వివరాలను వెల్లడించాలని కోరుతున్నారు.

చట్టం ముందు అందరు సమానమే

ప్రత్యేక మైన అక్రమ నిర్మాణాల విషయంలో మాత్రం డీసీ ఎందుకు మౌనంగా ఉంది? ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో నిబంధనల రాజ్యం నడుస్తోందా? పలుకుబడి రాజ్యం నడుస్తోందా? తేల్చాల్సింది ఉన్నతాధికారులే. ప్రజల ఫిర్యాదులను పట్టించుకోని అధికార యంత్రాంగానికి బాధ్యత గుర్తు చేయాల్సిన సమయం వచ్చింది. ఐదు నెలలుగా ఎదురుచూస్తున్న ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందా? అక్రమ నిర్మాణాల వెనుక ఉన్న వాస్తవాలు వెలుగులోకి వస్తాయా? లేక ఫిర్యాదులు ఫైళ్లలోనే సమాధి అవుతాయా? ఆల్విన్ కాలనీ సర్కిల్ డీసీ పై ఉన్నతాధికారుల దృష్టి పడాల్సిన సమయం ఆసన్నమైంది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా
లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన భీమ్ భరత్



మొయినాబాద్: నవంబర్ 20 (ప్రజా జ్యోతి) చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు శిరీషతో పాటు పలువురు లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్నారు.
ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు హాజరయ్యారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం,వ్యక్తిత్వ వికాసం

విద్యార్థులు చదివే అలవాటును జీవితంలో భాగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్రబాబు





అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 20 (ప్రజాజ్యోతి) విద్యార్థుల జీవితాల్లో పుస్తక పఠనం ఎంతో కీలకమని, పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆలోచనా శక్తిని, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరుస్తాయని ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్రబాబు అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ రంగాలకు సంబంధించిన విజ్ఞానదాయకమైన పుస్తకాలను చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక పఠనం ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే నిరంతర అధ్యయనం, పఠనాసక్తి ఎంతో అవసరమని తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ సాహిత్య, విజ్ఞాన సంబంధిత పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథులు, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. నాగేంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అమర్‌నాథ్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాస్టర్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ కృష్ణారావు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సౌభాగ్య, క్షేత్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ గౌడ్ హాజరయ్యారు. కళాశాల ప్రధాన గ్రంథపాలకురాలు ఎ. శివాని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా జాతీయ గీతాలాపనతో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ముగిశాయి.

రోడ్లపై తుప్పుపట్టిన వాహనాల తిప్పలు

ప్రజా రహదారులేనా మీ వ్యక్తిగత పార్కింగ్ స్థలాలు?
రెండు నిరుపయోగ వాహనాలకు నోటీసులు
తొలగించకుంటే కఠిన చర్యలు: డీసీ



కూకట్‌పల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): రోడ్లను ఆక్రమించి నిరుపయోగ వాహనాలను నెలల తరబడి వదిలేస్తున్న యజమానులకు ఆల్విన్ కాలనీ సర్కిల్ డీసీ చాముండేశ్వరి శుక్రవారం అధికారులతో కలిసి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా రెండు నిరుపయోగ వాహనాలను గుర్తించి, వాటిని తొలగించాలంటూ వాహనాలపై నోటీసులు అతికించారు.ప్రజలకు ఉపయోగపడాల్సిన రహదారులను కొందరు తమ వ్యక్తిగత వాహనాల నిల్వ కేంద్రాలుగా మార్చడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే ఆమె సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి చర్యలకు దిగారు. నగర పరిశుభ్రతకు, రహదారుల సౌకర్యానికి విఘాతం కలిగించే ఇలాంటి నిర్లక్ష్య ధోరణికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారని ఆమె తెలిపారు.రోడ్లు ప్రజల వినియోగం కోసం మాత్రమే తప్ప నిరుపయోగ వాహనాల పార్కింగ్ కోసం కాదు అని సూచించారు.ప్రజా స్థలాలను ఆక్రమిస్తే ఇక ఉపేక్షించే ప్రసక్తే లేదన్న స్పష్టమైన హెచ్చరికను ఆమె జారీ చేశారు.రోడ్లను వాహనాల డంపింగ్ యార్డులుగా మార్చితే సహించేది లేదన్నారు.

ఏళ్ల ఎదురుచూపులకు ఫలితం!

దివ్యాంగుడికి పింఛన్ మంజూరు.. కుటుంబంలో ఆనందం

కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ చొరవతో పింఛన్ మంజూరు

ట్రాన్స్‌ఫార్మర్ సమస్య పరిష్కారానికి సైతం కృషి

14వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి

చేవెళ్ల నవంబర్ 20(ప్రజా జ్యోతి): పుట్టుకతోనే మాటలు రాక.. కాళ్లు, చేతులు పనిచేయని పరిస్థితి.. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ పింఛన్ కోసం ఎదురుచూస్తున్న ఆ కుటుంబానికి ఎట్టకేలకు ఊరట లభించింది. 14 వ వార్డుకు చెందిన చిన్నంకి యాదయ్య అన్న కుమారుడికి 14వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ చొరవతో పింఛన్ మంజూరైంది. దీంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నంకి యాదయ్య అన్న కుమారుడి పరిస్థితిని గుర్తించి పింఛన్ మంజూరుకు కృషి చేసిన కౌన్సిలర్ శ్రీనివాస్‌కు యాదయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ప్రయత్నంతో తమ కుటుంబ సభ్యుడితో పాటు మరికొంతమందికి కూడా పింఛన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత పింఛన్ మంజూరు కావడం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ సమస్యపైనా కృషి

తన స్థలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించేందుకు కూడా కౌన్సిలర్ శ్రీనివాస్ ఎంతో కృషి చేశారని చిన్నంకి యాదయ్య తెలిపారు. తమ సమస్యను పరిష్కరించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలకు కృతజ్ఞతలు చెప్పారు.

వార్డు అభివృద్ధికి మరింత కృషి చేయాలి

మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి సహాయ సహకారాలతో 14వ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని చిన్నంకి యాదయ్య ఆకాంక్షించారు. దివ్యాంగులు, నిరుపేదలు, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు వార్డు అభివృద్ధికి మరింత కృషి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.



మాదాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్న స్విగ్గీ డెలివరీ బాయ్ అరెస్ట్

శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుడి వద్ద నుంచి మొత్తం 1,089 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన 28 ఏళ్ల బలరాం మొహంతా మాదాపూర్‌లోని సిద్దిక్‌నగర్‌లో నివాసం ఉంటూ స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు.అదనపు ఆదాయం కోసం ఒడిశాకు చెందిన బాబు అనే వ్యక్తి వద్ద నుంచి కిలో గంజాయిని రూ. 15 వేలకుగాను కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చాడు.
గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ. 400 నుంచి రూ. 500 వరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో మాదాపూర్ పోలీసులు, డివిజన్ క్లోజ్ టీమ్ సిబ్బందితో కలిసి సిద్దిక్‌నగర్‌లోని రోడ్ నంబర్ 4లో తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన బలరాం మొహంతాను అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించారు.నిందితుడి వద్ద, అతని నివాస గదిలో కలిపి మొత్తం 1,089 గ్రాముల గంజాయి, ఒక ఎలక్ట్రానిక్ తూకం యంత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గంజాయి సరఫరా చేస్తున్న ఒడిశాకు చెందిన బాబు పరారీలో ఉన్నట్లు పోలీసులు



వెల్లడించారు.అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

యెన్కెపల్లి అయ్యప్ప స్వామి సన్నిధానానికి విద్యుత్ దీపాల అలంకరణ

శివ సన్నిధానంలో దేవతామూర్తుల చిత్రాలతో ప్రత్యేక శోభ

భక్తి కార్యక్రమాలకు సహకారం అందించిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్

మొయినాబాద్: నవంబర్ 20 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లిలో ఉన్న శివ సన్నిధానం అయ్యప్ప స్వామి సన్నిధానానికి 9వ వార్డు కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ప్రత్యేక సహకారం అందించారు. సన్నిధానంలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు గోడలపై వివిధ దేవతామూర్తుల చిత్రాలను వేయించారు. దీంతో అయ్యప్ప స్వామి సన్నిధానం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్ప స్వాముల పూజలు, భజనలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సన్నిధానం అనువుగా ఉండేలా ఈ ఏర్పాట్లు చేయించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవతామూర్తుల చిత్రాలతో సన్నిధానం గోడలు ఆకర్షణీయంగా మారగా, విద్యుత్ దీపాల వెలుగులతో



ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సన్నిధానం గురుస్వామి కుమ్మరి కృష్ణ మాట్లాడుతూ...అయ్యప్ప స్వాముల సన్నిధాన అభివృద్ధికి సహకరించిన కౌన్సిలర్



ప్రభాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

మొయినాబాద్ మున్సిపాలిటీలో రూ.6 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

26 వార్డుల్లో రూ.4 కోట్లతో సీసీ రోడ్లు, యూజీడీ పనులు

పారిశుధ్య నిర్వహణకు రూ.2 కోట్లతో ఆధునిక యంత్రాల కొనుగోలు

మొయినాబాద్: నవంబర్ 20 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు ప్రారంభించారు. మున్సిపాలిటీలోని మొత్తం 26 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వివిధ అభివృద్ధి పనులకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా రూ.4 కోట్ల వ్యయంతో 26 వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు చేపట్టనున్నారు. ప్రతి వార్డుకు సుమారు రూ.15 లక్షల చొప్పున నిధులు కేటాయించి అవసరమైన ప్రాంతాల్లో పనులు నిర్వహించనున్నారు. దీంతో కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభించనుంది. అదేవిధంగా మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు రూ.2 కోట్ల నిధులతో జెట్టింగ్ మెషిన్, జేసీబీ, ట్రాక్టర్, డోజర్ వంటి ఆధునిక యంత్రాలను కొనుగోలు చేయనున్నారు. వీటి ద్వారా మురుగు కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, పారిశుధ్య పనులను వేగవంతం చేయనున్నారు.
ఈ అభివృద్ధి పనులు పూర్తయితే మున్సిపాలిటీలోని అన్ని



వార్డుల్లో ప్రజలకు మెరుగైన రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ షాబాద్ సోనియా దర్శన్, వైస్ చైర్మన్ గురుగు రాజు ముదిరాజ్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుడ్డు నర్సింగ్ రావు సేవలు చిరస్మరణీయం



ఘనంగా మాజీ మంత్రి 96వ జయంతి వేడుకలు.. నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీగణేష్
బోయిన్ పల్లి, నవంబర్ 20.(ప్రజా జ్యోతి): మాజీ మంత్రి, ప్రజానాయకులు స్వర్గీయ దుడ్డు నర్సింగ్ రావు 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై దుడ్డు నర్సింగ్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. ప్రజాసేవకు అంకితమైన దుడ్డు నర్సింగ్ రావు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు, సమాజ అభివృద్ధికి అందించిన కృషి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని సూచించారు.

పేదింటి ఆడబిడ్డ వివాహానికి రూ.51 వేల ఆర్థిక భరోసా

ఇచ్చిన మాట ప్రకారం హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్ సన్వెల్లి అమరేందర్ రెడ్డి

ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా చెక్కు అందజేత



మొయినాబాద్: నవంబర్ 20 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ 5వ వార్డుకు చెందిన గడ్డం సుజాత ,అశోక్ యాదవ్ ,కుమార్తె వివాహ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ సన్వెల్లి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎస్ఎస్ఆర్ ఎస్ ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా భరోసా పథకం కింద రూ.51,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు.
ఆడపిల్లల వివాహాలు పేద కుటుంబాలకు ఆర్థికంగా భారంగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఇచ్చిన మాట ప్రకారం వివాహానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సన్వెల్లి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలవడం, ఆపద సమయంలో ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

చెంగిచెర్ల డివిజన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన మాజీ మేయర్ అజయ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఆసర్ల బీరప్ప



బోడుప్పల్ ప్రజా జ్యోతి ప్రతినిధి: బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌కు చెందిన లబ్ధిదారునికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆసర్ల బీరప్ప కలిసి బాధితుని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పొన్నం తరుణ్ గౌడ్,నాయకులు అజ్జు,జీవన్ రెడ్డి,అర్జున్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కటికల శ్రీశైలం యాదవ్ నియామకం

నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్

తలకొండపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి): భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా తలకొండపల్లి మండలానికి చెందిన కటికల శ్రీశైలం యాదవ్ నియమితులయ్యారు.శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ... 2006 వ సంవత్సరంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ద్వారా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని తెలిపారు.తలకొండపల్లి మండల కన్వీనర్‌గా,ఆమనగల్ భాగ్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశానని గుర్తుచేశారు.అనంతరం 2014వ సంవత్సరం నుండి భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యక్రమాల్లో చురుకైన కార్యకర్తగా పాల్గొంటూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ క్రమంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషంగా,గర్వంగా భావిస్తున్నానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి,ఈ గొప్ప బాధ్యతను అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు,తన రాజకీయ మార్గదర్శి తల్లోజు ఆచారికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.అదేవిధంగా తనపై విశ్వాసం ఉంచిన పార్టీ పెద్దలందరికీ,నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో,నిబద్ధతతో,సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,యువతను పార్టీ వైపు నడిపిస్తూ,పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు.పదవిని బాధ్యతగా భావిస్తూ...బాధ్యతను సేవగా మలుచుకుంటూ... పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు.



పేద కుటుంబానికి అండగా నిలిచిన రాంపూర్ కంటెస్టెడ్ సర్పంచ్ అనంత నరసింహులు

పేదింటి ఆడపిల్ల వివాహానికి రూ.10,000 కానుక అందజేత

తలకొండపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి) గెలుపు ఓటములతో సంబంధం లేకుండా జన్మనిచ్చిన తల్లిని,పుట్టిన ఊరును మరిచిపోకుండా పేద ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానని ధైర్యం ఇచ్చే గొప్ప నాయకులు రాంపూర్ గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ అనంత నరసింహాలు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.శుక్రవారం రాంపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అల్వాల ఈశ్వరమ్మ -యాదయ్య గౌడ్ యొక్క కూతురు అనూష పెళ్లికి కానుకగా రూ.10పదివేల రూపాయలు ఆర్థిక సహాయంగా రాంపూర్ గ్రామానికి చెందిన కంటెస్టెడ్ సర్పంచ్ అనంత, నరసింహులు,హనుమాన్ దేవాలయం మాజీ చైర్మన్ పెళ్లికూతురుకు ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది.పేదరికం కారణంగా పెళ్లి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న కుటుంబానికి నరసింహులు సహాయం ఎంతో ఊరటనిచ్చిందని గ్రామస్తులు అన్నారు.ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా పెళ్లికూతురుకు మనసారా ఆశీర్వదించి,నూతన దాంపత్య జీవితం సంతోషంగా, సుఖంగా సాగాలని ఆకాంక్షించారు.ఎన్నికలు,పదవులు వచ్చినా పోయినా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని,పేదలకు అండగా నిలవడమే తన బాధ్యతగా భావిస్తానని నరసింహులు తరచూ చెబుతుంటారని గ్రామస్తులు తెలిపారు.గతంలో కూడా ఎంతో మంది పేద విద్యార్థులకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి,పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా అనూష,వారి కుటుంబ సభ్యులు అనంత నరసింహాలుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి నాయకుడు గ్రామానికి ఉండటం మా అదృష్టమని,కష్ట సమయంలో ఆదుకునే వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న హరి మోహన్ రెడ్డి,బైండ్ల రామదాసు, దోరుబాయి జంగయ్య, రంగారెడ్డి,ముక్తాల ప్రవీణ్,కటికెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట నిలబెట్టుకుంటున్న రాంపూర్ గ్రామ సర్పంచ్

పేదింటి ఆడపిల్ల వివాహానికి రూ. 10,000 పెళ్లి కానుక అందజేత

తలకొండపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి):

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఇటీవల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారంగా రెండవ పథకం ఆడపడుచు పెళ్లి కానుక రూ.10వేల రూపాయలును రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు.శుక్రవారం రాంపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అల్వాల ఈశ్వరమ్మ - యాదయ్య గౌడ్ కూతురు అనూష పెళ్లికి కానుకగా రూ. 10,000/- పెళ్లికూతురుకు ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది.ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని చెప్పిన సర్పంచ్ ఆ మాటకు కట్టుబడి ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ వస్తున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.మేనిఫెస్టోలో చెప్పిన మొదటి పథకం తర్వాత ఇప్పుడు రెండవ పథకంగా ఆడపడుచు పెళ్లి కానుకను అందించడం పట్ల ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.పేదరికం కారణంగా పెళ్లి ఖర్చులకు ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చిందని గ్రామస్తులు అన్నారు.ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా పెళ్లికూతురుకు మనసారా ఆశీర్వదించి,నూతన దాంపత్య జీవితం సంతోషంగా, సుఖంగా సాగాలని ఆకాంక్షించారు.అధికారంలోకి వచ్చాక మాట మరిచిపోయే నాయకులు చాలా మంది ఉన్న ఈ రోజుల్లో,ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్ గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రజలు కొనియాడారు.గ్రామ అభివృద్ధితో పాటు పేద కుటుంబాల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తానని సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు సర్పంచ్ వట్టెల నిర్మలశ్రీశైలం యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపిటిసి భీమమ్మ యాదయ్య,మాజీ సర్పంచ్ మణెమ్మయాదయ్య,మాజీ హనుమాన్ దేవాలయ టెంపుల్ చైర్మన్ సప్పిడీ జానయ్య,సూర్యరావు చెరువు జనరల్ సెక్రెటరీ చిలుకం శేఖర్,వార్డు సభ్యులు కటికల మధు యాదవ్,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,నాయకులు ఎం.నర్సింహా రెడ్డి,దుగ్గపురం శ్రీనయ్య,మద్ది కృష్ణారెడ్డి,యువ నాయకులు రొయ్యల రమేష్,వి.మహేష్,వి.మధు,శశికిరణ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





దక్షిణ ప్రాంతీయ రింగ్ రోడ్డుకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభం!

రంగారెడ్డి జిల్లాలో 7 మండలాలు,28 గ్రామాల మీదుగా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్

100 మీటర్ల వెడల్పుతో 75.05 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు

తలకొండపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం నిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది.ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు హెచ్ఎండీఏ అధికారులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు సమర్పించారు.హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఎస్టేట్ అధికారి, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) అధికారులు సమర్పించిన ప్రతిపాదనల ప్రకారం జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో 28 గ్రామాల మీదుగా రహదారి అలైన్‌మెంట్ ఖరారైంది.ప్రభుత్వం 2025 జూలై 8న జారీ చేసిన జీవో నంబర్ 299 ద్వారా దక్షిణ ప్రాంతీయ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌కు ఆమోదం తెలిపింది.మొత్తం 201 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ రహదారి యాదాద్రి భువనగిరి, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల మీదుగా సాగనుంది. మొత్తం 20 మండలాలు, 90 గ్రామాలను కలుపుతూ 100 మీటర్ల వెడల్పుతో ఈ రహదారిని నిర్మించనున్నారు.

రంగారెడ్డి జిల్లాలోని గ్రామాల వివరాలు ఇలా ఉన్నాయి:

మాడ్గుల మండలం: అన్నెబోయినపల్లి, మాడ్గుల, బ్రాహ్మణపల్లి, ఇర్విన్, కలకొండ, ఆమనగల్ మండలం: సింగంపల్లి, పోలేపల్లి, చెన్నంపల్లి, ఆమనగల్, తలకొండపల్లి మండలం: గరివిపల్లి, ఖానాపూర్, వెంకట్రావుపేట, మెడకపల్లి, రాంపూర్, చంద్రధన, జూలపల్లి, కేశంపేట మండలం: నిర్దవెల్లి, తొమ్మిదిరేకుల, ఫరూఖ్‌నగర్ మండలం: భీమారం, చించోడు, కొందుర్గు మండలం: ఆగిర్యాల, తంగళ్లపల్లి, చెరుకుపల్లి, కొందుర్గు (పశ్చిమ), కొందుర్గు (తూర్పు), చౌదరిగూడ మండలం: తూముపల్లి, వనంపల్లి, తుమ్మలపల్లి.ఈ మేరకు హెచ్‌జీసీఎల్ అధికారులు భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు, భూముల వివరాలు, సర్వే నంబర్లు, విస్తీర్ణాలతో కూడిన పత్రాలను హెచ్ఎండీఏకు అందజేశారు. రంగారెడ్డి జిల్లాలోని రహదారి అలైన్‌మెంట్ పరిధిలో మొత్తం 75.05 కిలోమీటర్ల మేర భూసేకరణ చేపట్టాల్సి ఉంది. ఇందులో 53.40 కిలోమీటర్లు, మరో 21.65 కిలోమీటర్ల రెండు విభాగాలుగా ప్రతిపాదనలు రూపొందించారు.

భూసేకరణకు సంబంధించి కీలక ఉత్తర్వులు

ప్రాజెక్టు అమలులో భాగంగా భూసేకరణకు సంబంధించి సామాజిక ప్రభావ అంచనా (సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్) ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పిస్తూ ప్రభుత్వం నవంబర్ 6, 2026న జీవో నంబర్ 264 జారీ చేసింది. భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపన చట్టంలోని సంబంధిత నిబంధనల నుంచి మినహాయింపు కల్పిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియను ప్రారంభించి, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారిని భూసేకరణ అధికారిగా నియమించి తదుపరి చర్యలు చేపట్టాలని హెచ్ఎండీఏ అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.దక్షిణ ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే రంగారెడ్డి జిల్లాలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి, రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. హైదరాబాద్ నగరంపై వాహనాల ఒత్తిడి తగ్గి, జిల్లాల నుంచి వచ్చే భారీ వాహనాలు నగరంలోకి రాకుండానే తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కలుగుతుంది.ముఖ్యంగా తలకొండపల్లి, ఆమనగల్, మాడ్గుల, కొందుర్గు వంటి మండలాల్లో రోడ్డు కనెక్టివిటీ పెరిగి, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభం కానుంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అయితే అలైన్‌మెంట్ పరిధిలో భూములు కోల్పోయే రైతులకు పరిహారం, భూసేకరణ విధివిధానాలపై తదుపరి అధికారిక ప్రకటనలు కీలకం కానున్నాయి. రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భూములు కోల్పోయే కుటుంబాలకు పునరావాసం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



నీలకంఠం విష్ణు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

బాధిత కుటుంబానికి రూ. 5,000 తక్షణ సహాయం అందజేత



తలకొండపల్లి,నవంబర్ 20 (ప్రజాజ్యోతి) రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి దశరథం యొక్క అల్లుడు నీలకంఠం విష్ణు మరణించిన విషయం తెలుసుకున్న కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా విష్ణు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.విష్ణు అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ,బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉందని,వారి బాధను పంచుకునేందుకే తాను వచ్చానని ఎమ్మెల్యే అన్నారు.చిన్న వయసులోనే విష్ణు మరణించడం కుటుంబానికి తీరని లోటని,ఆ లోటును ఎవరూ భర్తీ చేయలేరని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణ సహాయంగా వారి కుటుంబానికి రూ. 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ భరోసా

బోజ్యానాయక్ తాండ లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం



బషీరాబాద్ నవంబర్ 20 ప్రజా జ్యోతి వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం భోజ్యానాయక్ తండాలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి కుటుంబానికి ఇందిరామ భరోసా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ శాంతి గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ ఎంపీడీవో సంపత్ కుమార్ ఏఎంసీ వైస్ చైర్మన్ శంకరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వమే ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు కుటుంబాలకు భద్రత కల్పించడంతో పాటు ఆపద సమయంలో ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ అమెరికాకు హైదరాబాద్‌లో 8.28 కోట్ల అద్దె

హైదనాబాద్ : హైదరాబాద్ మహానగరం మరోసారి తన సత్తా చాటింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు గమ్యస్థానంగా మారింది. ప్రపంచ బ్యాంకింగ్ దిగ్గజం బ్యాంక్ ఆఫ్ అమెరికా తమ భారత అనుబంధ సంస్థ బీఏ కంటిన్యూమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా హైదరాబాద్ మాదాపూర్‌లోని మైండ్ స్పేస్ సైబరాబాద్లో ఏకంగా 10,10,467 చదరపు అడుగులు 1 మిలియన్ స్క్వేర్ ఫీట్ కంటే ఎక్కువ) ఆఫీసు స్థలాన్ని లీజుకు తీసుకుంది. కె.రహేజా ఐటీ పార్క్ (మైండ్ స్పేస్ బిజినెస్ పార్క్)ు ఖీఇఐ)కు చెందిన బిల్డింగ్ నంబర్-1 గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 11 అంతస్తులు అంటే మొత్తం 12 ఫ్లోర్లను 12 సంవత్సరాల కాలానికి లీజుకు తీసుకుంది. ఈ ఒప్పందం విలువ అద్దె రూపంలోనే సుమారు రూ.1450 కోట్ల నుంచి రూ.1500 కోట్ల వరకు ఉంటుందని ప్రాప్ స్టాక్ వెల్లడించింది. ఈ ఏడాది దేశంలో నమోదైన అతిపెద్ద ఆఫీస్ స్పేస్ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచిన ఈ మెగా డీల్ పూర్తి వివరాలు తెలుసుకుందాం.రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ స్టాక్ సెకరించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల ప్రకారం మాదాపూర్ మైండ్ స్పేస్ సైబరాబాద్ బిల్డింగ్ నంబర్ 1లోని గ్రౌండ్ ప్లస్ 11 అంతస్తులలో మొత్తం 10,10,467 చదరపు అడుగుల ఛార్జబుల్ ఏరియా లీజుకు తీసుకున్నారు.ప్రతి చదరపు అడుగుకు నెలకు రూ.82 చొప్పున, ప్రారంభ నెలవారీ అద్దె రూ.8.28 కోట్లుగా, ఏడాదికి రూ.99.42 కోట్లుగా నిర్ణయించారు. ఈ లీజు కోసం బ్యాంక్ ఆఫ్ అమెరికా ఇప్పటికే రూ.49.72 కోట్లను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించింది. ఒప్పందం ప్రకారం ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి 15 శాతం చొప్పున అద్దె పెంచనున్నారు. దీని ప్రకారం 12 ఏళ్లలో మొత్తం అద్దె రూ.1,450 నుంచి రూ.1500 కోట్లుగా ఉండనుంది.ఈ లీజు ఒప్పందం సెప్టెంబర్ 7, 2026 నుంచి అధికారికంగా ప్రారంభం కాగా, రెంట్ ఫ్రీ పీరియడ్ తర్వాత జనవరి 2027 నుంచి నెలవారీ అద్దె చెల్లింపులు మొదలవుతాయి. భవిష్యత్తులో దశలవారీగా మరో 5 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కూడా తీసుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.2026లో దేశంలోని టాప్ ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఒప్పందాల్లో హైదరాబాద్ అగ్రభాగన నిలుస్తోంది. ఇటీవల ఐటీ దిగ్గజం యాక్సెంచర్ హైదరాబాద్ హైటెక్ సిటీలో తమ జీసీసీ కోసం 10.17 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్థలం లీజుకు తీసుకుంది.

మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇళ్లపై ఈడీ మెరుపు దాడులు.. అరెస్ట్ చేసే అవకాశం

ఖానాపూర్, హైదరాబాద్‌లలో ఉదయం నుంచే ముమ్మరంగా సాగుతున్న తనిఖీలు

రూ.40.96 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు

ఖానాపూర్ నివాసం వద్ద రేఖను అరెస్ట్ చేసే అవకాశం

నిర్మల్ : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ ఉదయం ఖానాపూర్‌తో పాటు హైదరాబాద్‌లోని ఆమె నివాసాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో ముమ్మర సోదాలు చేపట్టారు. ఖానాపూర్ మండలం సత్తెనపల్లి వద్ద రేఖానాయక్‌కు చెందిన ఏఆర్ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు ప్రభుత్వం మిల్లింగ్ నిమిత్తం ధాన్యాన్ని కేటాయించింది.